PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 97 విజయవాడ, మంగళవారం 7 నవంబర్ 2023 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No Vijayawada, Tuesday 7 November 2023 Rs

13న దీపావళి సెలవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దీపావళి సెలవు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రకటించిన సెలవు దినాన్ని మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో నవంబరు 12న దీపావళి సెలవుగా ప్రకటించగా, ఇప్పుడు దాన్ని నవంబరు 13కు మార్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా సెలవులు కలిసొచ్చాయి.

4

సోషలిజమే భవిష్యత్తు కావాలి...

ట్యాంకర్ల ద్వారా తడులు

- వర్షాభావంతో వాడుముఖం పట్టిన మిర్చి • రక్షించుకోవడానికి రైతుల పాట్లు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

వర్షాభావ పరిస్థితుల వల్ల కర్నూలు జిల్లాలో మిర్చి రైతులకు కష్టాలే మిగిలాయి. ఎండుతున్న పంటను కాపాడేందుకు రైతులు ట్యాంకర్లతో తడులు అందిస్తున్నారు. నీటి కోసం రైతుల నుంచి ఆర్డర్లు వస్తుండడంతో ట్యాంకర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. జిల్లాలో మిర్చి 1,49,735 ఎకరాల్లో వేశారు. రైతులు ఇప్పటికే లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 401 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 140 మిల్లీమీటర్లే నమోదైంది. అంటే, 261 మిల్లీమీటర్ల (65 శాతం) లోటు వర్షపాతం ఉంది. కళ్లముందే మొక్కలు ఎండిపోతుంటే చూస్తుండలేక తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి రావాలి. పంటను కాపాడుకోకపోతే ఒక్క క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి కనిపించలేదని, దీంతో, ట్యాంకర్లతో తడులు అందిస్తున్నామని రైతులు తెలిపారు. ట్యాంకర్ ఒక్కంటికీ సుమారు ఐదు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఎకరా విస్తీర్ణంలో ఒక తడి కోసం ఐదు నుంచి ఆరు ట్యాంకర్ల నీరు

ఆదోని మండలం సంతేకుడ్లూరు వద్ద ట్యాంకర్లతో మిర్చి పంటకు నీళ్లు అందిస్తున్న రైతు

అవసరం అవుతోంది. దీంతో, తడుల కోసం ఎకరాకు అదనంగా రూ.25 నుంచి 30 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఇతర పంటలతో పోలిస్తే మిర్చి సాగుకు ఖర్చు అధికంగా అవుతోంది. మంచి ధర ఉందనే ఉద్దేశంతో రైతులు ఈ పంట సాగు పట్ల ఆసక్తి చూపారు. వర్షాభావం వారి ఆశపై నీళ్ల జల్లింది. మొక్కలు వాడిపోతున్నాయి. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. తెగుళ్ల ఉధృతి వల్ల కూడా అదనంగా ఖర్చు అవుతోంది. దీంతో, ఖర్చు అమాంతం పెరిగిపోయింది. వర్షాభావం, తెగుళ్ల వల్ల ఇప్పటికే కొంత నష్టం జరిగినందున దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ప్రస్తుతం క్వింటాలు మిర్చి ధర రూ.35 వేలు ఉందని, పంట మిగతా 2లో

తడుల కోసం రూ.30 వేలు ఖర్చు

ఎకరా విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నాను. మామూలుగా రూ.70 వేల నుంచి రూ.90 వేలు ఖర్చు అయ్యేది. ఈ ఏడాది వర్షాభావం వల్ల ట్యాంకర్ల ద్వారా నీటి తడులు ఇవ్వాల్సి వస్తోంది. ఎకరాకు రూ.30 వేలు అదనంగా ఖర్చు. దీనివల్ల ఖర్చు పెరిగింది.

- రవి కుమార్, సంతేకుడ్లూరు, ఆదోని మండలం

పురుగు మందుల పిచికారీకి ఎకరాకు రూ.50 వేలు ఖర్చు

ఆరు ఎకరాలలో మిరప సాగు చేస్తున్నాను. పైరుకు నల్లి, తెల్ల దోమ సోకి పంట దెబ్బతింది. పురుగు మందు ల పిచికారీకి ఎకరాని కి రూ.40 వేలు చొప్పున అదనపు ఖర్చయింది. వర్షాభావం వల్ల పైరు ఎదుగుదల ఆగిపోయింది. పంట చేతికి వస్తుందో? లేదో? తెలియని పరిస్థితి ఉంది.

- బార్కి రాజశేఖర్, పెద్ద హరివాణం, ఆదోని మండలం

సంఘటనా ప్రదేశంలో మహిళ మృతదేహం, ధ్వంసమైన ఫర్నీచర్

విజయవాడ బస్టాండ్లో ఆర్‌టిసి బస్సు బీభత్సం

- ఫ్లాట్‌ఫారంపైకి దూసుకెళ్లడంతో ముగ్గురు దుర్మరణం

ప్రజాశక్తి- యంత్రాంగం

విజయవాడ నగరంలోని పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్లో ఆర్‌టిసి బస్సు బీభత్సం సృష్టించింది. బస్ స్టాండ్‌లో ప్లాట్‌ఫారంపై వేచి ఉన్న ప్రయాణికులపైకి దూసుకొచ్చింది. దీంతో, ఓ చిన్నారితోసహా ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, ఆర్‌టిసి రూ.5 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించాయి. ఇది చాలదని, రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... కొందరు ప్రయాణికులు విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్ 12వ ప్లాట్‌ఫాంపై నిరీక్షిస్తున్నారు. విజయవాడ-గుంటూరు మధ్య నడిచే మెట్రో లగ్జరీ ఎసి నాన్‌స్టాప్ బస్సు ప్లాట్‌ఫాం వద్దకు వచ్చింది. ఈ బస్సులో 24 మంది వరకు ప్రయాణికులు ఎక్కారు. బస్సు బయలుదేరే సమయంలో ఆటోమేటిక్ గేర్ సిస్టంపై పనిచేసే ఈ బస్సును వెనక్కి తీసే క్రమంలో డ్రైవర్ రివర్స్ గేర్‌కు బదులు ఫస్ట్‌గేర్ వేశారు. దీంతో, బస్‌స్టేషన్లో 11-12వ నంబర్ ప్లాట్‌ఫారాలపైకి దూసుకెళ్లింది. ఫ్లాట్‌ఫారంపై ఉన్న అవుట్ సోర్సింగ్ బుకింగ్ టికెట్ క్లర్క్ కండె వీరయ్య (23), చీరాలకు చెందిన మోటాని కుమారి (45), ఆమె మనుమడు ఆయాన్ష్ (పద్దెనిమి నెలలు) మరణించారు. వీరయ్య, కుమారి అక్కడికక్కడే మరణించగా, తీవ్ర గాయాలైన చిన్నారి ఆయాన్ష్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. కుమారి కుమార్తె సుకన్య, మరో ప్రయాణికుడు సురేష్‌బాబు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో 11, 12 ప్లాట్‌ఫారాల వద్ద దిమ్మెలు విరిగి ఫెన్సింగ్, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి. రెప్పపాటులో ఊహించని విధంగా బస్సు దూసుకురావడంతో ప్రయాణికులు భయాందోళనలతో పరుగులు తీశారు.

మృతులకు రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం, ఘటనపై విచారణకు సిఎం ఆదేశం

బస్సు ప్రమాద మృతులకు పది లక్షల చొప్పున పరిహారం అందజేయాలని మిగతా 2లో

ప్రమాదంపై సమగ్ర విచారణ, రూ.50 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలి : సిపిఎం

7-10 మధ్య దేశ వ్యాపిత నిరసనలు

- వామపక్షాల పిలుపు

న్యూఢిల్లీ : గాజాలో ఇజ్రాయిల్ నిరంతర బాంబు దాడులు సాగిస్తోంది. ఇజ్రాయిల్ ఆక్రమణకు అమెరికా పూర్తి మద్దతు ఇస్తున్నది. పాలస్తీనీయులపై సాగిస్తున్న మారణకాండను తక్షణమే ఆపాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. అమెరికా సామ్రాజ్యద చర్యలకు వ్యతిరేకంగా మంగళవారం నుంచి నుండి ఈ నెల 10వ తేది వరకు దేశవ్యాపితంగా నిరసనకార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. భారత రక్షణ, విదేశాంగ మంత్రులతో సమావేశంలో పాల్గొనేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ మంగళవారం నుండి మూడు రోజులపాటు భారత్‌లో ఉంటారు. ఈ సమయంలోనే అయిదు వామపక్ష పార్టీలు దేశవ్యాపిత నిరసనలకు పిలుపునిచ్చాయి. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా అమెరికా చర్యలు తీసుకోవాలని, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ రక్షణ బలగాలకు నిధులు ఆయుధాల సరఫరాను వెంటనే ఆపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా,ఎఐఎఫ్‌బి నేత జి.దేవరాజన్, సిపిఐ (యంఎల్)నేత దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి నేత మనోజ్ భట్టాచార్య సోమవారం నాడిక్కడ ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదలజేశారు. పాలస్తీనియన్లపై అమెరికా- ఇజ్రాయిల్ జరిపే ఊచకోతకు మద్దతునివ్వడం ఆపాలని మోడీ ప్రభుత్వాన్ని కోరాయి. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చూడాలని అంతర్జాతీ య సమాజం ఇస్తు న్న పిలుపులో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. నిరసనలు, ఆందోళనలకు సంబంధించిన విధి విధానాలను వామపక్ష పార్టీల రాష్ట్ర శాఖలు నిర్ణయిస్తాయని ఆ ప్రకటనలో తెలిపారు.

న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు 'సుప్రీం' నోటీసులు

- దేశవ్యాప్త నిరసనలు

విజయవంతం : ఎఐకెఎస్

5

రోగులకు పూర్తి స్థాయిలో చేయూత

- జగనన్న సురక్ష సమీక్షలో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రోగులకు పూర్తిస్థాయిలో చేయూత నివ్వడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సురక్షలో భాగంగా నిర్వహిస్తు న్న శిబిరాల్లో గుర్తించిన రోగులకు వ్యాధి నయమయ్యేంతవరకు ప్రభుత్వం చేదోడుగా నిలుస్తుందని చెప్పారు. 'ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున శిబిరాలు సాధారణమైనవి కావు. శిబిరాల నిర్వహణ ముగిసిన తరువాతే అసలు పని ప్రారంభమవుతుంది. శిబిరాల్లో గుర్తించిన రోగులకు తదుపరి చికిత్స అందించాలని, వారి సమస్య నయమయ్యేంతవరకు అండగా ఉండాలని చెప్పారు. జగనన్న సురక్ష వైద్యశిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 94.94 శాతం, పట్టణ ప్రాంతాల్లో 91 శాతం ఇంటింటి స్క్రీనింగ్ పూర్తయిందని అన్నారు. పట్టణాల్లో ఈ నెల 22 నాటికి అన్నీ పూర్తవుతాయని వివరించారు. ప్రస్తుతం ఐదోదశ నిర్వహిస్తున్నామని, దీనిపై ఒకయాప్ కూడా రూపొందించినట్లు తెలిపారు. నవంబరు 5 నాటికి 85 వేల మంది పేషెంట్లను చికిత్సల కోసం నెట్‌వర్కు ఆస్పత్రులకు లేదా టీచింగ్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు తెలిపారు. 13,850 కేసుల్లో ఇప్పటి వరకూ చేయూతనిచ్చామని వివరించారు. అనేక మంది చికిత్స అనంతరం

సెకండ్ రిఫరల్‌కు రావడం లేదని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి ఒక్కరి ఫోన్లోనూ ఉండాలని సూచించారు.కంటి వెలుగు కింద 8.72 లక్షల మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని, 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వాలని డాక్టర్లు సూచించారని వివరించారు. అలాగే 73,474 మందికి కంటి సర్జరీలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ మంచిపై అందరికీ వివరించాలి

నవంబరు 9 నుండి వైఎపి నీడ్స్ జగన్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించాలని, దీని ద్వారా జరుగుతున్న మంచి గురించి అందరికీ తెలపాలని అన్నారు. ఇంటింటికీ ఏం జరిగింది, గ్రామానికి ఏం జరిగింది అనేది ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా ఎంతమంది లబ్ధిపొందుతున్నారో వారికి తెలియాలని అన్నారు. అన్ని స్థాయిల్లో సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా
రోడ్ల నిర్మాణం తక్షణమే ఆపాలి

- హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రోడ్లు వేస్తున్నారంటూ అమరావతి రైతులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. వెంటనే రోడ్ల నిర్మాణం నిలిపేయాలని నగరపాలక సంస్థతోపాటు సిఆర్‌డిఎను హైకోర్టు ఆదేశించింది. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అనుమతి తీసుకోకుండా మంగళగిరి మండలం నిడమర్రులో తమకు కేటాయించిన ప్లాట్లలో అధికారులు రోడ్లు వేస్తున్నారంటూ అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు. రైతుల తరపున న్యాయవాది లక్ష్మీనారాయణ సోమవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వెంటనే నిర్మాణ పనులను ఆపేయాలని అధికారులను ఆదేశించింది. రైతులకు నోటీసులు ఇచ్చి వారి వాదనలు వినాలని తెలిపింది.

ఇక్కడ కుస్తీ... అక్కడ దోస్తీ

- రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు కేంద్రానికి దాసోహం
- దేశసంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బిజెపికి మద్దతు దారుణం
- ప్రాజెక్టులంటే పంచుకోవడం, కొల్లగొట్టడమేనా?
- ప్రజారక్షణ భేరి బస్సు యాత్రలో బి వెంకట్

బుట్టాయగూడెంలో విల్లంభులుఎక్కుపెట్టిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి దాసోహం అనడం అత్యంత దారుణమని, రాష్ట్రంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న ఈ పార్టీలు కేంద్రంలోని బిజెపితో మాత్రం దోస్తీ చేస్తున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సోమవారం ఏలూరు జిల్లాలోని ఏజెన్సీలో సాగింది. కుక్కునూరులో ప్రారంభమైన యాత్ర... వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం మీదుగా కొయ్యలగూడెం వరకు కొనసాగింది. ఈ యాత్రకు ఏజెన్సీ ప్రజలు ఊరూరా ఘనస్వాగతం పలికారు. ఊరి పొలిమేర్లకు ఎదురొచ్చి హారతులిచ్చి తిలకం దిద్ది ఆహ్వానించారు. గిరిజన నృత్యాలు ప్రదర్శించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన బహిరంగ సభల్లో బి.వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర హక్కులు, ప్రజా సమస్యల గురించి వైసిపి ప్రభుత్వంగానీ, ప్రధాన ప్రతిపక్షాలు గానీ కేంద్రాన్ని నిలదీయడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కొల్లగొడుతుంటే దానికి మద్దతు పలుకుతున్నాయని తెలిపారు. జగన్ అదానీని కలిశాడంటే మోడీని కలిసినట్టేనని, రాష్ట్రంలో వనరులను దోచి పెట్టడానికే ఇది జరుగుతోందని వివరించారు. ప్రాజెక్టులంటే పంచుకోవడం, కొల్లగొట్టడం అన్నట్లు తయారైందని విమర్శించారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డగోలుగా నిర్మించడంతో నాలుగు పిల్లర్లు దెబ్బతిన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిస్థితీ అదేవిధంగా ఉందని తెలిపారు. ఏజెన్సీలోని ఆదివాసీల భూములను మోడీ, జగన్ లాక్కుంటు న్నారని విమర్శించారు. పోలవరం సమస్యలపై కేంద్ర మంత్రి అర్జున్ ముండాను కలిశామని, రాష్ట్ర మిగతా 2లో

తగ్గుతున్న ధాన్యం సేకరణ

నాలుగేళ్లలో 11 లక్షల టన్నుల క్షీణత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం చెబుతున్న మాటలు ఎలా ఉన్నప్పటికీ ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ ఏడాదికేడాదికి తగ్గుతోంది. ప్రతి ఏడాది సీజన్ ప్రారంభంలో చెబుతున్న లక్ష్యాలకు ఆచరణకు పొంతన లేని పరిస్థితి ఏర్పడు తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత నాలుగు సంవత్సరాల్లో రైతుల నుండి ధాన్యం సేకరణ 11 లక్షల టన్నుల మేర తగ్గింది. 2019-20వ సంవత్సరంలో 47.83 లక్షల టన్నుల గా ఉన్న ధాన్యం సేకరణ , 2022-23 సంవత్సరానికి 35.36 లక్షల టన్నులకు పరిమితమైంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రభుత్వం చెబుతున్న లక్ష్యాలు నెరవేరడంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2023-24వ సంవత్సరం ఖరీఫ్‌లో రాష్ట్రంలో 13లక్షల హెక్టార్లలో వరి సాగు అయిందని, 79 లక్షల టన్నులకు పైగా ధాన్యం ఉత్పత్తయిందని, దానిలో 37 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించడం లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. అయితే, వరుసగా గత సంవత్సరాల అనుభవాలను పరిశీలిస్తున్న నిపుణులు ఈ లక్ష్య సాధనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల్లో రెండు మూడు జిల్లాల్లో మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ అంతకు ముందు ఏడాదితో పోలిస్తే తక్కువగానే ధాన్యం సేకరించడం దీనికి కారణం.

ఏ సంవత్సరం ఎలా...

సంవత్సరం	సేకరించిన ధాన్యం (లక్షల మె.టన్నుల్లో)
2019-20	47.83
2020-21	47.32
2021-22	40.31
2022-23	35.36

ఈ ఏడాది ప్రారంభం

ఈ ఏడాది ధాన్యం సేకరణ రాష్ట్రంలో ప్రారంభమైంది. నవంబరు మొదటి వారంలో తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పంట నూర్పిళ్లు ప్రారంభం కావడంతో ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలును ప్రభుత్వం ప్రారంభించింది. సోమవారం మధ్యాహ్నం 1గంట వరకు రూ.3.45కోట్ల విలువ జేసే 1,581 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో తూర్పుగోదావరి జిల్లాలో 1413 మెట్రిక్ టన్నులు, కాకినాడ జిల్లాలో 5మెట్రిక్ టన్నులు, కోనసీమ జిల్లాలో 11 మెట్రిక్ టన్నులను ఆదివారం సాయంత్రం వరకు కొనుగోలు చేశారు. ఎఫ్‌సిఐకి, చౌక ధరల దుకాణా లకు సరిపడా సేకరించాల్సిన ధాన్యం 25లక్షల మెట్రిక్ టన్నులుగా పౌరసరఫరాలశాఖ పేర్కొంది. దానికి అదనంగా ఎంత సేకరిస్తుందన్నది చర్చనీయాంశంగామారింది. రాష్ట్రంలోని 3,600 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

సరిపడా నిధులివ్వాలి : కౌలు రైతు సంఘం

సేకరించిన ధాన్యానికి వెంటనే డబ్బు చెల్లించేందుకు అవసరమైన నిధులను సివిల్ సప్లై, మార్కెటింగ్ శాఖల వద్ద అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గత ఏడాది పది వేల కోట్లకు పైగా విలువజేసే ధాన్యం కొనుగోలు చేశారని, ప్రభుత్వం వద్ద తగినంత నిధులు లేక పోవడంతో మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలు అవసరమైనంత నిల్వ ఉంచడం లేదని పేర్కొన్నారు. ధాన్యం తోలిన వంద రోజులకు కూడా రైతులు, కౌలు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ కాలేదనిఆ సంఘం పేర్కొంది. అంతే కాకుండా సంచులు, కాటా కూలి, రవాణా చార్జీలు ఉచితమని చెప్పినప్పటికీ సంచులు, హమాలీ కూలీ, రవాణా చార్జీలు నేటికి అందని రైతులు కూడా ఉన్నారని పేర్కొన్నారు.. ప్రభుత్వం ధాన్యం తోలిన వెంటనే డబ్బులు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎమ్. హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'పాలమూరు-రంగారెడ్డి' విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పాలమూరు-రంగారెడ్డి ద్వారా 90 టిఎంసిల కృష్ణా జలాలను తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆంధ్రప్రదేశ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 29వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ విషయమై తొలుత కృష్ణా జల వివాద పరిష్కార ట్రిబ్యునల్ (కెడబ్ల్యూడిటి)ను ఎపి ప్రభుత్వం ఆశ్రయించింది. పిటిషన్‌ను విచారించే అధికారం తమకు లేదని, తగిన వేదికను ఆశ్రయించాలని సెప్టెంబర్ 20న ట్రిబ్యునల్ సూచించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. వాయిదా కోరుతూ కేంద్ర ప్రభుత్వం తరపున లెటర్ పంపిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. ఏపీ, తెలంగాణ తరపు న్యాయవాదులు ఉన్నారుగా అని ధర్మాసనం ప్రశ్నించింది. తాము కేవియట్ దాఖలు చేశామని తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తెలిపారు. కృష్ణా జలాల పంపిణీపై మరో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున అ విచారణ జరిగే నవంబర్ 29నే ఈ పిటిషన్ కూడా విచారిస్తామని చెబుతూ ధర్మాసనం కేసు విచారణను వాయిదా వేసింది.

నాన్చొద్దు..



- ఇక్కడి దాకా పరిస్థితి రానీయొద్దు : సుప్రీం కోర్టు
- గవర్నర్లు ప్రజలచే ఎన్నుకోబడినవారు కాదనే విషయం గుర్తెరిగితే మంచిది

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను నెలలు, కొన్ని సార్లు ఏళ్ల తరబడి నాన్చుతున్న గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. ఈ విధమైన సంస్కృతికి ముగింపు పలకాలని కోరింది. గవర్నర్లు ప్రజల చేత ఎన్నుకోబడినవారు కాదనే విషయం గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిదని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మందలించింది. పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ నాన్చుడు వైఖరికి వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఘాటుగా స్పందించింది. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. బిల్లుల జాప్యం అంశం సుప్రీం కోర్టుకు రాకముందే గవర్నర్లు తగు నిర్ణయం తీసుకోవాలి. కోర్టుకు చేరాక చర్యలు తీసుకునే పద్ధతికి ముగింపు పలకాలి. తెలంగాణ విషయంలోనూ ఇలానే జరిగింది. పంజాబ్ గవర్నర్ చర్యలపై తాజా నివేదికను శుక్రవారానికల్లా సమర్పించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పంజాబ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ ఆర్థిక, విద్యా సంబంధిత చట్టాలతో సహా ఏడు బిల్లులను గత జులై నుంచి ఆమోదం తెలపకుండా తొక్కిపట్టారని అన్నారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన పిటిషన్లు వచ్చాయి. శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఎడతెగని జాప్యం చేస్తున్నారని కేరళ ప్రభుత్వం తరపు న్యాయవాది మాజీ అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ కోర్టుకు విన్నవించారు. "ఈ పిటిషన్ దాఖలు చేసిన తరువాత, 'మేమూ సుప్రీంకోర్టులో పోరాడుతాము' అని గవర్నర్ చెప్పినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి" అని వేణుగోపాల్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. పంజాబ్ కేసుతోబాటే కేరళ, తమిళనాడు కేసులు కూడా శుక్రవారం విచారణకు చేపట్టాలని వేణుగోపాల్ అభ్యర్థించారు.దీనికి ధర్మాసనం అంగీకరించింది.

గిరిజన సంఘం నేత గుగులోత్ ధర్మా కన్నుమూత

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

గిరిజన సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గుగులోత్ ధర్మా (69) ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో అనారోగ్యం కారణంతో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి కన్నుమూశారు. ధర్మా భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలోని ఆయన నివాసానికి సోమవారం కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ తదితరులు ధర్మా భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ, ధర్మా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రజా ఉద్యమాలకు ధర్మా నాయకత్వం వహించారని, ప్రత్యేకంగా గిరిజనుల సంక్షేమం కోసం ఆయన విశేషమైన కృషి చేశారని తెలిపారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, బంజారా పోరు బాట పేరుతో పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది.

సిపిఎం ఎపి రాష్ట్ర కమిటీ సంతాపం

ధర్మా అకాల మరణం పట్ల ఎపి రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ధర్మా గిరిజన రంగంలో పనిచేస్తూ వారిలో చైతన్యానికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థి రంగం నుండీ పార్టీకి అంకితమై చివరి వరకూ పనిచేశారని తెలిపారు. జూలూరుపాడు జడ్‌పిటిసి సభ్యులుగా ప్రజల మన్ననలందుకున్నారని, ఆయన లేనిలోటు పూడ్చలేనిదని పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

సిఎం లేఖ రాయకూడదా?

- పిటిషన్ దారుడి అర్హతలేంటి?
- సిఎం జగన్‌పై దాఖలైన పిటిషన్‌పై సుప్రీం

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

సిఎం లేఖ రాయకూడదా? ఆయన అభిప్రాయాలు చెప్పకూడదా? అసలు పిటిషన్ దారుడి అర్హతలేంటి? అంటూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. మాజీ సిజెఐ ఎన్‌వి రమణపై ఆరోపణలు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాది సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. వివిధ పార్లమెంటు చట్టాలను పిటిషనరు తరపున న్యాయవాది ప్రస్తావిస్తే, పార్లమెంటుకు, సిఎం లేఖకు సంబంధమేంటని ధర్మాసనం ప్రశ్నించి, విచారణను వాయిదా వేసింది.

ఉపసర్పంచ్‌పై చర్య తీసుకోవాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం నవుడూరు గ్రామ దళిత సర్పంచ్ నల్లమిల్లి రేణుకను వేధిస్తున్న గ్రామ ఉపసర్పంచ్ బొట్టా మునీంద్రరావుపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబరు 9న జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రారంభం ముందు దళిత సర్పంచ్ రేణుకను ఉద్దేశించి 'ఈ కులం తక్కువ వాళ్లని కుర్చీ ఎక్కిస్తే మా మీద ఇలాగే ఎక్కేస్తారు' అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ బహిరంగంగా అవమానించడం దారుణమని అన్నారు.

అంగన్‌వాడీలకు నాణ్యమైన సరుకులు

- ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు నాణ్యమైన సరుకులు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శికి యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబీరాణి, కె సుబ్బరావమ్మ సోమవారం లేఖ రాశారు. నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయడం లేదని తెలిపారు. తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం పోలినాయుడు కండ్రిగలోని అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేసిన పాలు గడ్డకట్టి పురుగులు పట్టాయని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం మండలం జెంబులవారి పల్లెలో పురుగులు పట్టిన ఎండు ఖర్జూరం సరఫరా చేశారని వివరించారు. ఇలాంటి ఘటనలు పలుచోట్ల వెలుగు చూశాయని అన్నారు. దీనివల్ల అంగన్‌వాడీ సిబ్బంది, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పాడైన గుడ్లు ఇచ్చారని వర్కర్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారని పేర్కొన్నారు. బిల్లుల్ని నెలల తరబడి బకాయి పెట్టడం వల్ల కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల నాణ్యతపై ప్రభావం చూపుతోందని తెలిపారు. పారదర్శకత పేరుతో గర్భిణులు, బాలింతలకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. మొదటి వారంలో అన్ని రకాల సరుకులు, వైఎస్‌ఆర్ కిట్లు సక్రమంగా రావడం లేదని పేర్కొన్నారు.

బిజెపిని గద్దెదించాలి

- ప్రజారక్షణభేరి యాత్రలో సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు పిలుపు
- రామాయపట్నం నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి – నెల్లూరు ప్రతినిధి

కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఇక్కడి అధికార పక్షం వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేనలు డూడూ బసవన్నల్లా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. సిపిఎం ప్రజారక్షణభేరి యాత్ర సోమవారం నెల్లూరు జిల్లాలో కోవూరు, కావలి, కందుకూరులో కొనసాగింది. ఈ యాత్రకు ప్రజలు గ్రామగ్రామాన స్వాగతం పలికారు. కోవూరులో బజారు సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగిన బహిరంగసభల్లో మధు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సామాన్య మధ్య తరగతి ప్రజలు, కార్మికులు బతకలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తోన్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బలపరుస్తుందని విమర్శించారు. రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోర్టు పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇటీవల ఆర్‌టిసి కార్మికుడిపై వైసిపి మూకలు దాడి చేసి గాయపరిచాయన్నారు. వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రౌడీయిజం, అరాచకాలను సిపిఎం సహించదని అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఎక్కడున్నారో చెప్పాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఆశాలు, అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా ఎక్కువ వేతనం ఇస్తామని ప్రకటించి నాలుగేళ్లు గడిచినా అతీగతీ లేదని విమర్శించారు. యాత్ర జరిగిన అన్నిచోట్ల కార్మికులు, స్థానిక మహిళలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్‌రెడ్డి, మూలం రమేష్, రాష్ట్ర నాయకులు దయా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రెండుచోట్ల అద్దెలు సాధ్యమేనా?

- హెచ్ఒడిల విశాఖ కార్యాలయాలపై సందేహాలు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

పరిపాలనాధిపతుల కార్యాలయాలను విశాఖ తరలింపు విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒక హెచ్ఒడికి రెండు చోట్ల కార్యాలయాలు ఏర్పాటు చేయడం, వాటికి అద్దె చెల్లించడంపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా కేంద్రాన్ని విశాఖ తీసుకెళ్లాలని గతంలో చేసిన నిర్ణయం ప్రస్తుతం అమలు చేయడానికి కసరత్తు సాగుతోంది. దీనిలో భాగంగానే ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన సమీక్షలు, పర్యవేక్షణ పేరిట అక్కడ కార్యాలయాలు పెడుతామంటూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వెంటనే ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో కమిటీ కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రుషికొండలో పర్యాటకశాఖ భవనాలు సిఎంఒకు అనుకూలంగా ఉన్నాయంటూ నివేదిక ఇచ్చింది. సరిపోయినంత విస్తీర్ణమూ ఉందనీ తెలిపింది. ప్రస్తుతం ఆర్థికశాఖలో దీనిపై చర్చ నడుస్తోంది. అమరావతిలో ప్రస్తుతం వివిధ విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు ఉన్న భవనాలకు అడుగుకు రూ.30 రూపాయల చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. అక్కడ కనీసం లక్షన్నర చదరపు అడుగులన్నా స్థలం కావాల్సి ఉంటుందని లెక్కలేశారు. దీనికి సంబంధించి అద్దె కట్టడం ఒకెత్తయితే అసలు ఒకే అధికారికి రెండుచోట్ల అద్దెలు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు ఆర్థికశాఖ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రుషికొండలో భవనాలు పర్యాటకశాఖవి అయినా ప్రభుత్వ భవనాలే గనుక ముఖ్యమంత్రి కార్యాలయానికి ఇబ్బంది ఉండదు. ఇతర అధికారుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలంటే మాత్రం అద్దె చెల్లించాల్సి వస్తుంది. అది ఒకే డిపార్టుమెంటుకు రెండుచోట్ల అదనపు భారంగానే చూస్తారు. ఈ నేపథ్యంలో అద్దె కట్టే అంశాలను ఎలా పరిశీలించాలనే కోణంలో అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అద్దెల చెల్లింపు తదితర అంశాలపై ఆర్థికశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే ఒక నివేదిక తయారు చేసినట్లు తెలిసింది. తాత్కాలికంగా పర్యాటకశాఖకు నామమాత్రపు అద్దె చెల్లించినా, ప్రైవేటు భవనాల్లో ఏర్పాటు చేసే అధిపతుల కార్యాలయాలకు మాత్రం అద్దెలు పూర్తిస్థాయిలో కట్టాల్సి ఉంటుంది. కనీసం లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో బయట అద్దెలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఇటీవల కమిటీ లెక్కగట్టింది.

హోటళ్లలో అద్దెలు పెనుభారమే

అధికారుల కార్యాలయాల ఏర్పాటు ఒకెత్తయితే కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ఎంతమంది వెళతారనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. సెక్రటేరియట్ విభాగానికి చెందిన సిబ్బందయితే విశాఖ వెళ్లేది లేదని చెబుతున్నారు. అధిపతుల కార్యాలయాల్లో సిబ్బంది కూడా అదే అంశంపై ఇటీవల సమావేశం నిర్వహించుకున్నట్లు తెలిసింది. దీంతోపాటు అధిపతులు విశాఖలో ఉండేటట్లయితే వారికి ఇంటి అద్దె చెల్లించాల్సి వస్తుంది. అలా కానిపక్షంలో తాత్కాలిక వసతి కింద హోటళ్లకు అయినా డబ్బు చెల్లించాల్సి వస్తుంది. పూర్తిగా అక్కడే ఉండేటట యితే ఇంటి అద్దె కనీసం రూ.40 వేలకు తగ్గకుండా చెల్లించాలి. రాకపోకలయితే ప్రయాణ ఖర్చులూ భారమే అవుతాయి. దీనిపైనే ప్రస్తుతం ఆర్థికశాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

జయప్రకాష్ నారాయణ వ్యాఖ్యలు అభ్యంతరకరం

- ఎపి సెక్రటేరియట్ సిపిఎస్ అసోసియేషన్

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఒపిఎస్ విధానం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు తీవ్ర గుదిబండగా మారే ప్రమాదం ఉందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ ఇటీవల వ్యాఖ్యానించడం అభ్యంతరకరమని, ఆ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఎపి సెక్రటేరియట్ సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె రాజేష్, ఎ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒపిఎస్ స్థానంలో సిపిఎస్‌ను తీసుకొచ్చిందన్నారు. 20 ఏళ్ల అనంతరం ప్రత్యక్ష ఆచరణలో ఈ పథకం ఉద్యోగుల ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైందని నిరూపితమైందని వారు తెలిపారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పేర్కొందని అన్నారు. పెన్షన్ అంశంపై బహిరంగ చర్చకు ఎపి సెక్రటేరియట్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

మోడీ వినాశకర పాలన

- రానున్న ఎన్నికల్లో బిజెపిని సాగనంపుదాం
- ప్రజా రక్షణభేరి యాత్రలో వక్తలు

ప్రజాశక్తి–కాకినాడ ప్రతినిధి, రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరంలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న లోకనాథం

మోడీ హయాంలో దేశంలో వినాశకర పాలన సాగుతోందని, రానున్న ఎన్నికల్లో బిజెపిని సాగనంపుదామని ప్రజారక్షణభేరి యాత్రలో వక్తలు పిలుపునిచ్చారు. సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి యాత్ర సోమవారం కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలో సాగింది. ఉదయం కాకినాడ నుంచి బయలుదేరిన యాత్ర పెద్దాపురం, సామర్లకోట మండలాల మీదుగా రాజానగరం వద్ద తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. సామర్లకోట–పిఠాపురం రోడ్డులో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను, పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని బృందం పరిశీలించింది.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన హామీలకు తూట్లు పొడిచిన కేంద్రంలోని మోడీ పాలనను సాగనిద్దామా..? సాగనంపుదామా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రజల పక్షమా? కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న మోడీ పక్షమా? అనేదానిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పోరాటానికి వైసిపి, టిడిపి మద్దతు పలికిన దాఖలాలు లేవన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మోడీ పాలనలో ప్రతి నిత్యావసర వస్తువు ధర రూ 300 శాతం పెరిగిందన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది ఉపాధికి దూరమయ్యారని తెలిపారు. అటువంటి వ్యక్తిని మళ్లీ గెలిపించమని పవన్ కల్యాణ్ కోరడం శోచనీయమన్నారు.

రంగులపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులపై లేదు

గత టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్లకు రంగులు వేయడంపైన మాత్రమే శ్రద్ధ పెట్టాయి తప్ప కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై చర్యలు తీసుకోలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం విమర్శించారు. సామర్లకోట మండలంలో టిడ్కో ఇళ్ల సముదాయాన్ని యాత్ర బృందంతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. టిడ్కో కాలనీల్లో తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ వంటి సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. లక్షలాది టిడ్కో ఇళ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సామర్లకోటలో నిర్మించిన టిడ్కో ఇళ్లలు నివాసయోగ్యంగా లేవని తెలిపారు. ఏలేరుకు వరద వస్తే ఈ కాలనీ పూర్తిగా నీటమునుగుతుందన్నారు. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, ఎ.వి.నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కొల్లాటి.శ్రీనివాసరావు, హరిబాబు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, నాయకులు కెఎస్.శ్రీనివాస్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి వైసిపి, టిడిపిపి, జనసేనలు ద్రోహం లోకనాథం, మంతెన సీతారాం

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుంటే రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేనలు ప్రశ్నించకుండా ద్రోహం చేస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, మంతెన సీతారాం విమర్శించారు. సోమవారం కాకినాడ సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధరపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని మతోన్మాద ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇస్తూ సామాజిక సాధికారిక యాత్ర నిర్వహించడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కూడా హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. సిపిఎస్‌ను రద్దు చేయకుండా ఉద్యోగులను మోసం చేసిందన్నారు. 2.40 లక్షల ఉద్యోగాలు, మెగా డిఎస్‌సి ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న గ్యాస్‌ను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్ర ప్రజలకు తక్కువ ధరకే గ్యాస్‌ను సరఫరా చేయొచ్చన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలు అత్యంత దయనీయంగా ఉన్నాయన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించిన చట్టాన్ని సవరించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై మార్గదర్శకాలు రూపొందించాలి

- ఎపియుడబ్ల్యుజె డిమాండ్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై త్వరితగతిన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించాలని, రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజె) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. జర్నలిస్టులకు మూడు సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడాన్ని కార్యవర్గ సమావేశం స్వాగతించింది. 2019 ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారని, ఆ మేరకు మంత్రివర్గ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పేర్కొంది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని నిర్ణయించడం సంతోషం అన్నారు.

నెల్లూరులో గత కార్యవర్గ సమావేశ నివేదికను యూనియన్ ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ప్రవేశపెట్టారు. యూనియన్ నాయకులు సోమసుందర్, ఆలపాటి సురేష్‌కుమార్, నల్లి ధర్మారావు, జయరాజ్, మాణిక్యరావు, శ్రీరామ్మూర్తి మాట్లాడారు.

సర్పంచుల హక్కుల సాధనకు పోరాటం

- పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

సర్పంచుల హక్కుల సాధన కోసం గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి ముత్యాలరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యమాన్ని ముందుకు నడిపిం చేందుకు 26 జిల్లాలకు 26 మంది ఇన్‌ఛార్జులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీలోగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీ కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు.

దొంగ ఓట్ల లెక్క తేల్చండి : పి. మధు

ప్రజాశక్తి – నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో దొంగ ఓట్లు చేర్చి తద్వారా అధికారంలోకి రావాలని వైసిపి కుయుక్తులు పన్నుతోందని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి. మధు విమర్శించారు. దొంగ ఓట్ల లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా రక్షణ భేరి యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల మార్పులు, చేర్పులతో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దొంగ ఓట్లను తొలగించాలని సూచించారు. ప్రజాస్వామికంగా ఎన్నికల వాతావరణం ఉండాలన్నారు. మోడీ పదేళ్ల కాలంలో నోట్ల రద్దు, పటేల్ విగ్రహం, రామమందిరం నిర్మాణం, వందేభారత్ రైలు తప్ప ఏలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మతోన్మాదంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. దొంగ ఓట్లతో గెలవాలని ఒక పార్టీ, మతోన్మాదంతో అధికారంలోకి రావాలని మరోపార్టీ చూస్తున్నట్లు విమర్శించారు. బిజెపి అవినీతి అక్రమాలను ఎండగట్టడంలో వైసిపి, టిడిపి, జనసేన విఫలమయ్యా రన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో బిజెపి ద్వంద వైఖరి అవలంబించిందని, దీన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. దేశంలోని ముస్లిం, మైనార్టీలు, క్రైస్తవులు, కార్మికులు, రైతులు అందరూ బిజెపికి గుణపాఠం చెప్పాలని కోరారు. కృష్ణపట్నం పోర్టును నవయుగ కంపెనీనీ బెదిరించి అదానికి కట్టబెట్టారని విమర్శించారు. రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వని పక్షంలో సిపిఎం ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు. నెల్లూరు జిల్లాలో 36 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటే ప్రభుత్వం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని మండిపడ్డారు. రైతులు, వ్యవసాయ కార్మికులు గోడు వ్యవసాయ మంత్రికి పట్టడంలేదన్నారు. ఈ నెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా తడులు

(మొదటి పేజీ తరువాయి)

చేతికి వచ్చే సమయానికి ఆ ధర ఉంటుందో, ఉండదోనని ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. బోర్ల కింద సాగు చేస్తున్న మిర్చి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలు రైతులను వేధిస్తున్నాయి. వ్యవసాయానికి రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి. విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని, ఒక్కో రోజు గంట, రెండు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోందని రైతులు తెలిపారు. మిర్చిలో బొబ్బర తెగులు, తామర పురుగు ఉధృతి అధికంగా ఉంది. బొబ్బర తెగులు సోకిన మొక్క ఎదుగుదల లోపించడంతోపాటు వేగంగా ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాపిస్తోంది. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తిస్తే వెంటనే పీకేసి తగులబెట్టాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

విజయవాడ బస్టాండ్లో ఆర్‌టిసి బస్సు బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ జరపాలని ఆదేశించారు.

రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం : ఆర్‌టిసి ఎమ్‌డి

ఘటనాస్థలాన్ని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆర్‌టిసి తరుపున రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. 24 గంటల్లో పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రమాదానికి గురైన బస్సు కండిషన్లోనే ఉందన్నారు. డ్రైవర్ వయసు 62 ఏళ్లని, ఆయన అనారోగ్యం నుంచి కోలుకుని వచ్చారని తెలిపారు.

ప్రభుత్వానిదే బాధ్యత : లోకేష్

ఈ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. నాలుగున్నరేళ్లుగా ఆర్‌టిసి గ్యారేజీల్లో నట్లు, బోల్టుల కొనుగోలుకు కూడా ప్రభుత్వం నిధులివ్వడం లేదని విమర్శించారు.

పురందేశ్వరి దిగ్భ్రాంతి

ఈ ప్రమాదంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి, రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి : సిపిఎం

ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ముగ్గురు మరణించడం దురదృష్టకరమని పేర్కొంది. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, గాయపడ్డ వారికి సంపూర్ణ వైద్యసహాయం, ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వంలో విలీనమైన తరువాత ఆర్‌టిసి యాజమాన్యం ఆదాయం గడించడంపై, ఆర్‌టిసి ఆస్తుల అమ్మకంపై దృష్టి పెట్టిందే తప్ప, ప్రయాణికుల, కార్మికుల భద్రతను, రక్షణను గాలికి వదిలేసిందని విమర్శించారు. విలీనం తర్వాత ప్రయాణికుల భద్రత, రవాణా సదుపాయాలు మెరుగవుతాయని అందరూ ఆశించారని, కానీ కాలం చెల్లిన బస్సులు, రిపేర్లపై శ్రద్ధ పెట్టకపోవడం, రిపేర్లకు తగిన నిధులు కేటాయించకపోవడం, కొత్త వాహనాలు కొనుగోలు చేయకపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల సంఖ్యను కుదిస్తూ పనిభారం పెంచుతున్నారని, దీంతో, కార్మికులకు, ప్రయాణికులకు భద్రత లోపిస్తోందని తెలిపారు. ఘటనా ప్రాంతాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాధ్‌తో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు.

ఇక్కడ కుస్తీ... అక్కడ దోస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తమ దృష్టికి నిర్వాసితుల సమస్యలు తీసుకురాలేదని ఆయన చెప్పారని వెంకట్ తెలిపారు. డిసెంబర్‌లో పోలవరంలో పర్యటిస్తామని ఆయన తెలిపారని వివరించారు. 2018 భూసేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం అందించాలని, ఏ రోజు గ్రామాన్ని ఖాళీ చేస్తే ఆ రోజే కటాఫ్ డేట్‌గా పరిగణించాలని డిమాండ్ చేశారు. జీలుగుమిల్లిలోని గిరిజనుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందన్నారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీలో దాదాపు 1200 ఎకరాల సాగు భూమిని ఆయుధ కర్మాగార డిపో ఏర్పాటుకు ఆదానీకి అప్పగించాలని చూడడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అక్కడ కార్మికులకు అండగా సిపిఎం నిలబడిందన్నారు. కేరళ తరహాలో రోజుకు రూ.850 కూలి, 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, రేషన్ కింద 12 రకాల సరుకులు, ప్రభుత్వ సంస్థల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన వంటివి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీలో అభివృద్ధి శూన్యం : వి.శ్రీనివాసరావు

ఏజెన్సీలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, రోడ్లు, సాగునీరు, వైద్యం, విద్య ఏవీ సక్రమంగా లేవని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అవినీతి ఆరోపణలతో అధికార, ప్రతిపక్షాలు తిట్టుకోవడం తప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రజా సమస్యలను వేదికగా చేయాలని ఈ యాత్ర చేస్తున్నామన్నారు. పార్టీ సందేశాన్ని గ్రామగ్రామానికీ తీసుకెళ్లాలని కోరారు. అదానీ, అంబాని ఇచ్చే నిధులతో నడిచే పార్టీలు వారికి అండగా ఉంటాయని, సిపిఎం మాత్రం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి ప్రతి ఏడాదీ పోలవరం నిర్వాసితులను గోదావరిలో ముంచేసి చోద్యం చూస్తున్నాయని విమర్శించారు.

నిర్వాసితుల సమస్యలను స్వయంగా చూసి సిపిఎం పాదయాత్ర చేపట్టిందన్నారు. కేవలం ప్రాజెక్టు మాత్రమే కాదని, నిర్వాసితుల సమస్యలు, పరిహారం, పునరావాసంపై దేశమంతా చర్చించుకునేలా సిపిఎం చేసిందని తెలిపారు. నిర్వాసితుల కోసం పోరాడేది ఎర్ర జెండాయేనని అన్నారు. ఎన్నికల సమయంలో జగన్ నిర్వాసితులకు ఇచ్చిన రూ.పది లక్షల పునరావాస ప్యాకేజీ, భూములకు రూ.5 లక్షల పరిహారం హామీ అమలు కాలేదని తెలిపారు. పోలవరం వద్ద 38 మీటర్లకే వరద నీరు వస్తే గ్రామాలన్నీ మునిగిపోతు ండగా 41, 45 కాంటూరు లెక్కలేంటో అర్థం కావడంలేదన్నారు. నిర్వాసితుల కోసం కివ్వాక గ్రామంలో నిర్వహించిన రెండు పునరావాస కాలనీలు కూడా వరదలకు మునగడం వైఫల్యం కాక ఇంకేంటని ప్రశ్నించారు. వెంటనే నిర్వాసితు లకు నాణ్యమైన ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర నాయకులు అశోక్, ఎం.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు అంకితభావంతో పనిచేయాలి

సమగ్ర శిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (కెజిబివి) టీచర్లు అంకితభావంతో పనిచేసి, విద్యార్థినుల ఉజ్వల భవితకు తోడ్పడాలని సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు కోరారు. కెజిబివిల్లో కొత్తగా నియామకమైన టీచర్లకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని విజయవాడలోని మేరిస్ స్టెల్లా కళాశాలలో సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరిస్తూ పాఠాలు బోధించాలని డైరెక్టరు సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో కెజిబివి కార్యదర్శి డి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ఆవిష్కరణ

సమగ్ర శిక్ష, విభా, లీప్ ఫర్ వర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 'వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్-2023-24' ట్రోఫీని డైరెక్టరు శ్రీనివాసరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వచ్చే ఏడాది మార్చిలో దీనిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

'పోలవరం'పై న్యాయ విచారణ

- దోషులను శిక్షించాలి
- ఆయుధ కర్మాగారం ప్రతిపాదన విరమించుకోవాలి : వి శ్రీనివాసరావు డిమాండ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు. చిత్రంలో కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ తదితరులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం ప్రాజెక్టు నాణ్యత, నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణ చేసి దోషులను శిక్షించాలని, సంబంధిత బాధ్యుల నుంచి డబ్బులు రికవరీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సోమవారం ఏలూరు జిల్లా బుట్టాయగూడెంకు చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నాణ్యతపై అనేక అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు. కాఫర్ డ్యామ్‌ల నాణ్యతపై పలుచోట్ల ఇబ్బందులు వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వమే చెప్పిందన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని తెలిపారు. టిడిపి, వైసిపి ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నాయని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏదైనా తేడా వస్తే వందల గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో అభివృద్ధి శూన్యంగా ఉందని, రోడ్లు, పాఠశాల భవనాలు సరిగా లేవని, ఆస్పత్రిలో సిబ్బంది లేరని, తాగునీరు లేక గిరిజనులు అల్లాడుతున్నారని తెలిపారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని, ఇప్పటివి తీసేసుకుంటున్నారని చెప్పారు. ఎక్కడా గ్రామసభలు నిర్వహించింది లేదన్నారు. జీలుగుమిల్లిలో ఆయుధ కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి గ్రామసభలకు సమాచారం లేదని తెలిపారు. అదానీకి ఆయుధ కర్మాగారం పేరిట 1,200 ఎకరాల గిరిజనుల భూములు తీసుకోవాలని చూస్తున్నారని అన్నారు. దీనిపై ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఆ ఆలోచన వెంటనే విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ పాల్గొన్నారు.

బరితెగించిన ఇసుక మాఫియా

- ఇసుక తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

ఇసుక తరలించేందుకు భారీగా వచ్చిన వాహనాలు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండల పరిధిలోని కొట్రకోన పంచాయతీకి చెందిన గారంపల్లె వద్ద నీవా నదిలో కొంత మంది అక్రమార్కులు భారీ స్థాయిలో వాహనాలతో ఇసుక తరలింపు చేపట్టారు. ఎలాంటి అనుమతులూ లేనప్పటికీ అక్రమార్కులు గతంలోని నకిలీ బిల్లులతో ఇసుక అక్రమ అమ్మకాలు ప్రారంభించారు. సమాచారం తెలుసుకున్న సర్పంచి భర్త విజయ్‌శేఖర్, ఉప సర్పంచి కుమార్, ఎంపిటిసి భర్త సుధాకర్‌రెడ్డి రీచ్ వద్దకు చేరుకుని ఇసుక తరలింపునకు అనుమతులు ఉంటే చూపాలని పట్టుబట్టారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎస్ఐ రామాంజనేయులకు ఫిర్యాదు చేయడంతో ఆయన సిబ్బందితో కలిసి రీచ్ వద్దకు చేరుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు నిర్ధారించుకున్నారు. వారినుంచి నకిలీ బిల్లులను స్వాధీనం చేసుకుని, ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. రెండు ప్రొక్లైనర్లు, ఒక మోటార్ సైకిల్, ఒక కారును పోలీసు స్టేషన్‌కు తరలించారు. అయితే ఘటనకు ప్రధాన కారకుడైన జ్ఞానేంద్రరెడ్డి అలియాస్ కలిజవేడు కిరణ్‌రెడ్డి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

వైద్య కళాశాలల ఏర్పాటుపై నాబార్డు అసంతృప్తి

- డబ్బిచ్చినా పనులు చేయరేమని ప్రశ్న
- 18 నెలల్లోగా ప్రారంభించకపోతే సాయం రద్దు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో ఏర్పాటుచేసే వైద్య కళాశాలల పరిస్థితిపై నాబార్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. నిధులు విడుదల చేసినా పనులు ప్రారంభం కాకపోవడంపై రాష్ట్రానికి లేఖ రాసింది. మొత్తం 18 నెలల్లోగా పనులు ప్రారంభం కాకపోతే రుణ సాయం రద్దయిపోతుందని హెచ్చరించింది. వెంటనే పనుల పరిస్థితి వివరించాలని లేఖలో కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్న వైద్య కళాశాలల స్థాయిని పెంచేందుకు, కొత్తవాటిని నిర్మించేందుకు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను మెరుగుపరిచేందుకు నిర్ణయించింది. ఈ పథకం కింద మొత్తం 23 కళాశాలల ఏర్పాటు, అభివృద్ధికి నిర్ణయించింది. దీనికి రూ.578 కోట్ల వరకు నిధులు కావాల్సి ఉంటుందని అధికారులు గుర్తించారు. ఈ మేరకు నిధుల సమీకరణలో భాగంగా నాబార్డు నుంచి రుణం తీసుకునేందుకు ప్రతిపాదించారు. ఇందులో భాగంగానే నాబార్డు కూడా రూ.472 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. అయితే ఇప్పటివరకు ప్రభుత్వం తరపున ఏమాత్రం వ్యయం జరగలేదని లేఖలో నాబార్డు పేర్కొంది. మార్చి 2026 నాటికి ఈ ప్రాజెక్టు పనులు పూర్తికావాల్సి ఉన్నప్పటికీ, పనుల ప్రారంభం కాలేదని నాబార్డు గుర్తు చేసింది. ఇదే సమయంలో నిర్మాణాలపై సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుచేసుకుని విద్యుత్ వినియోగించుకోవాలన్న సూచన నాబార్డు చేయడం గమనార్హం. ఈ పనులను ప్రారంభించడంలో, ప్రాజెక్టుకు సంబంధించి వర్క్ ఆర్డర్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే 18 నెలల తరువాత ఆర్‌ఐడిఎఫ్ ద్వారా అందించే సాయం రద్దవుతుందని లేఖలో తేల్చిచెప్పింది. అంతేకాకుండా పనుల పూర్తిపై ప్రాజెక్టు కంప్లీషన్ సర్టిఫికెట్‌ను తక్షణమే సమర్పించాలని, తరువాత ప్రాజెక్టు కంప్లీషన్ రిపోర్డునూ అందించాలని నాబార్డు సూచించింది.

ప్రబీర్ పుర్కాయస్థను విడుదల చేయాలి

- రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే
- రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ఐఆర్ కాపీల దహనం

రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిరసన

శ్రీకాకుళంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎఫ్ఐఆర్ కాపీని దగ్ధం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో, ప్రజాశక్తి యంత్రాంగం

న్యూస్‌క్లిక్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ఎఫ్ఐఆర్‌లో రైతులపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకోవడంతోపాటు ప్రబీర్ పుర్కాయస్థను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరావు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న కార్మికుల ఉద్యమం వెయ్యి రోజులు పూర్తయిందని, ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే విధానాలనూ ఉపసంహరించుకోవాలని కోరారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లో సంయుక్త కిసాన్ మోర్చాను చేరుస్తూ చేసిన ఆరోపణలను తొలగించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికవర్గం చేపట్టిన పోరాటం వెయ్యి రోజులు అయినప్పటికి కేంద్ర ప్రభుత్వం పటించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్య వేదికలు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్త అందోళనలో భాగంగా సోమవారం స్థానిక లెనిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్ ప్రతులను దహనం చేశారు. అనంతరం వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ప్రబీర్ పుర్కాయస్థను 'ఉపా' చట్టం కింద అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి, వ్యవసాయం గిట్టుబాటు కోసం రైతు తన కుటుంబం ఆత్మగౌరవంతో బతికేలా మద్దతు ధర ప్రకటించాలని కోరారు. న్యూస్‌క్లిక్‌పై పెట్టిన కేసు ఏ మాత్రమూ సరైంది కాదని, మొత్తం యావత్ రైతాంగాన్ని అవమానించేదిగా ఉందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (సిపిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్రం మెడలు వంచనిదే రైతులకు న్యాయం జరగదని అన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కె సుబ్బారావమ్మ, పి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. న్యూస్‌క్లిక్‌పై అన్యాయమైన కేసులు నమోదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఐఎఫ్‌టియు నాయకులు రామకృష్ణ మాట్లాడారు. నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సుప్రజ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని, న్యూస్‌క్లిక్ మీడియా సంస్థపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఎఫ్ఐఆర్‌లో సంయుక్త కిసాన్‌మోర్చా పేరును చేర్చడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. న్యూస్‌క్లిక్‌పై పెట్టిన కేసు ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. భావప్రకటనా స్వేచ్ఛను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

గుంటూరులోని శంకర్‌విలాస్ సెంటర్, పల్నాడు జిల్లా నరసరావుపేట ధర్నా చౌక్‌లో ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమానికి న్యూస్‌క్లిక్ అండగా నిలిచిందనే అక్కసుతో యాజమాన్యంపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేయబడ్డ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్త, అమిత్ చక్రవర్తిని బేషరతుగా విడుదల చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నెల్లూరులోని విఆర్‌సి సెంటర్‌లో చేపట్టిన నిరసననుద్దేశించి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. న్యూస్‌క్లిక్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. మీడియా సంస్థపై ఉపా చట్టాన్ని ప్రయోగించడం కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని తెలిపారు. రైతాంగ పోరాటానికి అండగా నిలిచినందు వల్లే న్యూస్‌క్లిక్ నిర్వాహకులపై ఉపా చట్టాన్ని ప్రయోగించి జైలులో పెట్టిందన్నారు. తిరుపతి బైరాగిపట్టెడలో నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు నాగసుబ్బారెడ్డి, ఎఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడారు. న్యూస్‌క్లిక్ యాజమాన్యంపై పెట్టిన కేసులను తక్షణమే రద్దు చేయాలని, భావప్రకటన స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు.

అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని నాలుగురోడ్ల జంక్షన్ అంబేద్కర్ స్తూపం వద్ద నిరసన చేపట్టి ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన, నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట ధర్నా చేపట్టారు. శ్రీకాకుళంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఆందోళన నిర్వహించారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద, కడప పాత బస్టాండ్ జ్యోతిరావు పూలే సర్కిల్, కృష్ణాజిల్లాలో గుడ్లవల్లేరు, గన్నవరం, ఎన్‌టిఆర్ జిల్లాలోని మైలవరం, ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం, చింతలపూడిబోసుబొమ్మ సెంటర్, పోలవరం, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు, గణపవరం మండలం పిప్పర వంతెన వద్ద, తాడేపల్లిగూడెంలో సుందరయ్య భవనం ఎదురుగా, ఉండి మండలం యండగండిలో ఎఫ్ఐఆర్ ప్రతులను దగ్ధం చేశారు.

బిగ్ సిలో దీపావళి ధమాకా ఆఫర్లు

- ఆన్‌లైన్ కంటే తక్కువ ధరలకే..!

హైదరాబాద్ : ప్రముఖ రిటైల్ చెయిన్ సంస్థ బిగ్ సి దీపావళి పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ధమాకా ఆఫర్స్‌లో ప్రతీ స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.10,000 వరకు ఇన్‌స్టాంట్ క్యాష్ బ్యాంక్‌తో పాటు రూ.4,000 వరకు విలువ కలిగిన ఖచ్చితమైన బహుమతి ఇవ్వనున్నట్లు బిగ్ సి ఫౌండర్, సిఎండి బాలు చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా స్మార్ట్ వాచ్ ఆఫర్, లాయల్టీ పాయింట్స్, స్మార్ట్ టివి తదితర మరెన్నో ఆఫర్లు అందిస్తున్నామన్నారు. బజాజ్ ఫైనాన్స ద్వారా మొబైల్స కొనుగోలుపై రూ.9వేల వరకు ఇన్‌స్టాంట్ క్యాష్ బ్యాంక్, ప్రతీ మొబైల్, స్మార్ట్ టివి, ట్యాప్‌టాప్ కొనుగోలుపై ఎస్‌బిఐ ద్వారా రూ.3వేల వరకు, ఐడిఎఫ్‌సి ద్వారా రూ.7,500 వరకు ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ ఇస్తోన్నట్లు పేర్కొన్నారు. ఎంపిక చేయబడిన మొబైల్స్ కొనుగోళ్ళపై రూ.5వేల విలువ కలిగిన ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్‌ను కేవలం రూ.499కే పొందవచ్చని తెలిపారు. ప్రతీ స్మార్ట్ టివిపై ఖచ్చితమైన బహుమతితో పాటు రూ.5199 విలువ కలిగిన ఫింగర్స్ బార్ స్పీకర్‌ను కేవలం రూ.2499కు, ఐఫోన్ మొబైల్ కొనుగోలుపై రూ.7,000 వరకు ప్రయోజనాలు కల్పిస్తున్నామన్నారు. బ్రాండెడ్ అస్సెసరీస్‌పై 51 శాతం వరకు డిస్కౌంట్‌ను పొందవచ్చన్నారు. అదే విధంగా ఎటిఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండానే ఉత్పత్తులు కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రతీ పండుగను ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆఫర్లను ప్రకటించడం బిగ్ సి అనవాయితని.. ఈ దఫా దీపావళికి ప్రకటించిన ఆకర్షణీయ రాయితీలను కూడా వినియోగదారులు ఉపయోగించుకోవాలని బాలు చౌదరీ కోరారు.

జగన్ పాలనంతా దళితులపై ఊచకోత

- టిడిపి దళిత సమ్మేళనంలో అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై ఊచకోత మొదలైందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు అన్నారు. 'దళితులంతా బాబుతోనే' పేరుతో దళిత సమ్మేళన సభను టిడిపి సోమవారం నిర్వహించింది. ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సభలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒకచోట దళితులపై దాడులు, అవమానాలు, వేధింపులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ఈ దాడులు జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్లకు, కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సామాజిక సాధికార బస్సు యాత్రల పేరుతో ప్రజల్లోకి వస్తున్న దళిత, బిసి, మైనార్టీ మంత్రులు వీటిపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు మాట్లాడుతూ.. ఎస్‌సిలపై దాడులు చేయించడం సిఎం జగన్‌కు అలవాటైందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో దళితులు టిడిపి పక్షానే నిలవాలని పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కోరారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు కేవలం ఓటు బ్యాంకు కాదనే వాస్తవం ముఖ్యమంత్రికి తెలిసొచ్చేలా చేయాలని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీద రవిచంద్ర యాదవ్, కెఎస్ జవహర్ తదితరులు ప్రసంగించారు.

ప్రభుత్వ అండదండలతోనే వరుస దాడులు: లోకేష్

రాష్ట్రంలో ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతోనే దళితులపై వరుస దాడులు కొనసాగుతున్నాయని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా పెద్దాపురంలో దళితుడైన నిప్పుల కోటేశ్వరరావు కుటుంబాన్ని వైసిపికి చెందిన ముత్తారెడ్డి తీవ్రంగా అవమానించి దాడికి పాల్పడటం దారుణమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంచికచర్లలో కాంద్రు శ్యామ్‌కుమార్‌పై మూత్రం పోసి అవమానించి, చిత్రహింసలకు గురిచేసిన ఘటనలో బాధ్యులపై బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుగ్గన రోజుకో మాట : విజయకుమార్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతున్నారని టిడిపి అధికార ప్రతినిధి విజయకుమార్ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను సొంత కాళ్లపై నిలబెట్టే రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారని ఆరోపించారు.

చంద్రబాబుకు ఎఐజిలో మరోసారి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం మరోసారి గచ్చిబౌలిలోని ఎఐజి ఆస్పత్రికి వెళ్లారు. డెర్మటాలజీకి సంబంధించి డాక్టర్లు సూచించిన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మూడ్రోజుల క్రితమూ ఆయన ఎఐజిలో పలు వైద్య పరీక్షలు చేయించుకున్న విషయం తెలిసిందే. చంద్రబాబు కుడి కంటికి త్వరలో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయనున్నారు.

సజ్జల గారూ.. మీ కథ మీరు చూసుకోండి...! : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ప్రజల కోసమే అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల పునరుద్ఘాటించారు. ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణలో పార్టీ ప్రకటించిన నాడే ఎపి రాజకీయాలతో సంబంధంలేదని స్పష్టం చేశానని, ఏం సంబంధం ఉందని సజ్జల తన గురించి మాట్లాడుతున్నారు..? అని ప్రశ్నించారు.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నౌరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.
(అనుబంధం-4) స్వాధీనతా ప్రకటన
చూడండి రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, క్రింది సంతకందారుడు మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, [illegible]
... ఫ్లింత్ ఏరియా 1600చ.అ.లు, ఉమ్మడి ఏరియా 400చ.అ.లు కలిగిన పున్నయ్య ప్రైడ్ యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.2ఏ లోని ఫ్లాట్‌తోపాటుగా సైట్ యొక్క 551చ.గ.ల పూర్తి విస్తీర్ణంలో 80చ.గ.ల విడదీయలేని భాగం విస్తీర్ణపు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: పి.శాంత కుమార్ ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్, తూర్పు: గోలి వెంకట సుబ్బరావు ఆస్తి, పడమర: చిరుమామిళ్ల ఆస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై.
తేది: 02-11-2023
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్థు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. సెల్ : 76250 79146
ఈ-మెయిల్ : guntur@canfinhomes.com
స్వాధీనత ప్రకటన (రూల్ 8(1))
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి రూ.23,36,996/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : శ్రీమతి పోలంరాజు రాగ సుధ, భర్త : లేటు అనపర్తి రాఘవ (తండ్రి : పివిఎస్ రామకృష్ణా రావు, డోర్ నెం.7-5-82ఎ, రామాలయం వీధి, ఎమ్.ఎమ్.రోడ్, ఒంగోలు-523 001). [illegible]
స్థిరాస్తి వివరములు
గుంటూరు, విశాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వెనుక వైపు, సమీప డోర్ నెం.25-25-42, ప్లాటు నెం.12 నందు, డి.నెం.229 వద్ద ఉన్న 125-66 చ॥గ॥లు లేదా 105-06 చ॥మీ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి నకు హద్దులు : తూర్పు : పటాన్ గౌస్ గారి ఆస్తి, దక్షిణం : 20 అ॥ల వెడల్పు గల రోడ్, పడమర : పాట్లు నెం.13, ఉత్తరం : షేక్ అబిద్ గారి ఆస్తి.
తేది : 06.11.2023
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

HDFC BANK We understand your world
నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-తింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ పోలీయో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు పబ్లిక్ నోటీసు.
హెచ్‌డిఎఫ్‌సి ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి 14 నవంబర్, 2023న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించడాని/పారవేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం.	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	02 నవంబర్, 2023 నాటికి అసాధారణ మొత్తం	విక్రయ నోటీసు తేదీ
1	XXXX0031	అయాస్ కంట జెన	56,822.99	06-Nov-23
2	XXXX7403	దొనవల్లి నవీన్ కుమార్	903.49	30-Oct-23
3	XXXX4730	మధుకర్ రెడ్డి గొండేసి	10,06,436.50	06-Nov-23
4	XXXX2123	సిగడం ప్రసాద్	30,535.72	06-Nov-23

తేదీ: 07.11.2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఫారం నెం.ఐఎన్‌సి-26లో ప్రకటన
(రూల్ 30 ది కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 ప్రకారం)
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30(5)(ఎ) విషయంలో
మరియు
నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషనల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో పీపుల్ కంబైన్ బిజినెస్ ఇనిసియేటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలిచేవారు) దీని నమోదిత కార్యాలయం డో.నెం. 8-1-97/1/8, లెవల్ 4, బ్లాక్-బి, నినిటాస్ హైస్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, ఆంధ్రప్రదేశ్ వద్ద కలిగియున్న విషయంలో.
........దరఖాస్తుదారు కంపెనీ
సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండవ "తెలంగాణ రాష్ట్రానికి" కంపెనీ దీని నమోదిత కార్యాలయంను మార్పు ఉద్దేశ్యంతో 14వ అంతస్తు, [illegible] (www.mca.gov.in) [illegible]
నమోదిత కార్యాలయం:
డో.నెం.8-1-97/1/8, లెవల్ 4, బ్లాక్-బి, నినిటాస్ హైస్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017, ఆంధ్రప్రదేశ్
తేదీ: 06-11-2023
ప్రదేశం: హైదరాబాద్
నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషనల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున
సం/-
డిఐఎన్: 09790179

HFS | Hiranandani Financial Services
హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: 514, దలామాల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీసు: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరానందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పొవాయి, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలి నం.: 022-25763623, సిఐఎన్ నం.: యు65999ఎంహెచ్2017పిటిసి291060.
డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్") యొక్క నియమాల క్రింద డిమాండ్ నోటీసు.
క్రింది సంతకందారు, చట్టం క్రింద హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇందు తదుపరి "హెచ్‌ఎఫ్ఎస్") యొక్క అధీకృత అధికారిగా మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు(లు) జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరబడుచున్నది. క్రింది సంతకందారు వాస్తవంగా భావించునది ఏమనగా, రూల్స్ ప్రకారం అతికించుట మరియు ప్రచురించుట ద్వారా నోటీసు అందేందుకు అవసరమైన చర్యలు తీసుకోబడుచున్నవి. డిమాండ్ నోటీసుల్లోని విషయం ఇందు దిగువ చూపబడినది.

క్ర. సం.	రుణ ఖాతా నం.& రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ చిరునామా	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & పూర్తి బకాయి	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ/ తాకట్టుపెట్టిన ఆస్తి
1.	కస్టమర్ ఐడి 8413 క్రింద లోన్ ఎక్స్పోజర్, ఎల్ఎఎన్: [illegible]	తేదీ: 02.11.2023. [illegible]	గుంటూరు జిల్లా, నర్సారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, [illegible]

[illegible]
ప్రదేశం: గుంటూరు
తేదీ: 07.11.2023
సం/-
హీరానందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

సంపాదకీయం

సంక్షా(క్షే)మం!

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, వసతి గృహాల దుస్థితి స్వయాన హైకోర్టు జోక్యంతో మరో మారు చర్చల్లోకొచ్చింది. వెల్ఫేర్ విద్యాలయాల్లో కనీస మాత్రంగానైనా సదుపాయాల్లేక సమస్యలతో కునారిల్లుతున్నాయని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తరచూ ఆందోళన చెందుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు. సామాజిక కార్యకర్త ఒకరు ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన దరిమిలా హైకోర్టు స్పందించి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి వసతి గృహంలో పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని తూర్పుగోదావరి ప్రిన్సిపల్ జిల్లా జడ్జిని ఆదేశించింది. విచారణ జరిపి హైకోర్టుకు పంపిన నివేదికలో పేర్కొన్న దారుణాలు హైకోర్టునే దిగ్భ్రాంతి కలిగించాయి. నాలుగొందల మంది విద్యార్థులున్న హాస్టల్‌లో రెండంటే రెండే టాయిలెట్లున్నాయి. బెడ్లు లేక పిల్లలు కింద పడుకుంటున్నారు. చలికాలంలో దుప్పట్లూ ఇవ్వలేదు. ఇటువంటి దయనీయ ఉదంతాలెన్నో ఆ నివేదికలో నిక్షిప్తమయ్యాయి. విస్మయం చెందిన న్యాయస్థానం, అసలు స్కూళ్లు, హాస్టళ్లపై సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణ ఉన్నదా అనే అనుమానం వెలిబుచ్చింది. గురుకుల సొసైటీ సభ్యుల పనితీరుపై విచారణకు, నిధుల నిర్వహణపై ఆడిట్‌కు, గోడి గురుకులంలో తక్షణ సదుపాయాలకు, ఉన్నత స్థాయిలో క్రమానుగత తనిఖీలకు ఆదేశాలిచ్చింది.

సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్ తమ ప్రభుత్వమని ముఖ్యమంత్రి, మంత్రులు వల్లె వేయని క్షణం లేదు. సంక్షేమానికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్నామని బస్తీమే సవాల్ అంటున్నారు. మరి వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్ అధ్వాన స్థితిపై ఏం సమాధానం చెబుతారు? సంక్షేమ బడులలో చదువుతున్నది సామాజికంగా వెనకబడ్డ బలహీనవర్గాలు, పేద పిల్లలే. డబ్బున్న మారాజుల పిల్లలు ఎలాగూ కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లకే వెళతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి తరగతుల పిల్లలకు దిక్కైన సంక్షేమ పాఠశాలల్లో కనీస సదుపాయాలు కల్పించకుండా ఎలా విద్యనభ్యసిస్తారు? ఇదేనా సామాజిక న్యాయం, సాధికారత? అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, ఆంగ్ల మాధ్యమం, జగన్ మామ.. ఈ ఆశయాలు వెల్ఫేర్ స్కూళ్లను సంక్షోభంలోకి నెడితే సిద్ధిస్తాయా? ప్రస్తుతం అధికార వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తోంది. వెల్ఫేర్ హాస్టళ్లను గాలికొదిలేశాక సామాజిక సాధికారత ఏ రకంగా నెలకొంటుందో ప్రభుత్వం శెలవిస్తే బాగుంటుంది.

నవరత్నాల్లో కొన్ని పథకాలకు నగదు బదిలీలు చేసి, అదే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేదల సంక్షేమం అనడం ప్రభుత్వ పాక్షిక దృష్టికోణం. సమాజంలో అన్ని విధాలుగా వివక్షకు గురవుతున్న తరగతుల వారు అభ్యున్నతి చెందాలంటే వారి విద్యకు తొలి ప్రాధాన్యమివ్వాలని యావత్ ప్రపంచం ఘోషిస్తోంది. సకల సౌకర్యాలతో వెల్ఫేర్ స్కూళ్లు ఏర్పాటు చేసినప్పుడే విద్య సాధ్యమవుతుంది. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు ఇవ్వకుండా, పాలు, కూరగాయలు, గ్యాస్ సరఫరా చేసే వెండర్లకు బిల్లులు బకాయిలు పేరబెట్టి, చివరికి మరుగుదొడ్లు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వకుండా వెల్ఫేర్ స్కూళ్లల్లో చదువుకునే పిల్లలు ఐఎఎస్‌లు, ఇంజనీర్లు, సైంటిస్టులు కావాలని కోరుకోవడం ఆయా తరగతులను వంచించడమే అవుతుంది. మిణుకు మిణుకుమనే లైట్లు, , విరిగి పడే శ్లాబులు, రెక్కలు విరిగిన ఫ్యాన్లు, బయటికి వేలాడే వైర్లు, డోర్లు లేని మరుగుదొడ్లు, మూలనపడ్డ ఆర్‌ఓ ప్లాంట్లు, తుప్పుపట్టిన ట్రంకు పెట్టెలు, ప్రహరీ గోడల్లేని భవనాలు.. ఇదీ రాష్ట్రంలో అత్యధిక సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ దుస్థితి. హైకోర్టు మొట్టికాయలతోనైనా సంక్షేమ పాఠశాలల స్థితిగతుల మెరుగుదలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. అప్పటికి వేడి చల్లార్చేందుకు ఏవో ఒకటీ అరా స్కూళ్లల్లో పైపై ఉపశమన చర్యలకు పరిమితం అయితే ప్రభుత్వంపై ప్రజల్లో, సామాజిక తరగతుల్లో నమ్మకం పోతుంది. సర్కారు ఇప్పటికైనా మేల్కోవాలి.

మంచి మాట



విద్య...సమాజ పరివర్తనకు,
దారిద్ర్య నిర్మూలనకు,
ఆకలిని అంతం చేయడానికి
ఒక విప్లవాత్మక సాధనం.
విద్య...మనిషి వ్యక్తిత్వ వికాసం,
వ్యక్తి సామర్థ్యాలను పెంచే
సాధనం కావాలి.

- పాలో ఫ్రీరీ,
బ్రెజిల్ విద్యావేత్త.

వ్యాఖ్య

మోడీ లేకుండానే... మిజోరం ప్రచారం...

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయాన కేంద్ర అధికార పార్టీ బిజెపి తీవ్ర సంక్షోభంలోకి వెళ్తున్నట్లు వారి చర్యలు తెలియజేస్తున్నాయి. గత తొమ్మిదేళ్లుగా అవలంబిస్తున్న ప్రచార వ్యూహాలు అంతగా పని చేయకపోవడం బిజెపికి నిరాశ మిగిల్చింది. హిందీ మాట్లాడే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి వ్యతిరేక సెంటిమెంట్ బలంగా, స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ మూడు రాష్ట్రాల్లో మోడీ-అమిత్ షా ద్వయం ఇష్టం లేకపోయినా...శివరాజ్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), వసుంధర రాజె సింధియా (రాజస్థాన్), రమణ్‌సింగ్ (ఛత్తీస్‌గఢ్)కు టికెట్లు ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. మిజోరంలో అధికార పార్టీ 'మిజో నేషనల్ ఫ్రంట్' బిజెపిని దూరం పెడుతోంది. తెలంగాణలో బిజెపి కి ఆశ లేదు. అక్కడ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోరు నెలకొంది.

తొమ్మిదేళ్ల క్రితం కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి స్టార్ క్యాంపైనర్‌గా ప్రధాని వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల లోనే కాదు, అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక ఎన్నికలు, ఉప ఎన్నికల్లో కూడా మోడీనే ప్రధాన ప్రచారకర్త. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు రోజుల పాటు ప్రచారం చేసిన ప్రధాని 19 ర్యాలీలు, ఆరు రోడ్ షోలలో పాల్గొన్నారు. మోడీకి పాలన కంటే సొంత పార్టీ ప్రచారమే ముఖ్యం. అలాంటిది మిజోరంలో ఈసారి ప్రచారానికి ప్రధాని దూరంగా ఉండడం సహజంగానే వార్తగా మారింది. అక్టోబర్ 30న మిజోరంలో ప్రధాని ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉంది. మిజో యేతర జనాభా అధికంగా ఉన్న మామిత్‌లో ప్రధాని బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగాయి. అయితే ప్రధానితో వేదిక పంచుకోవడానికి తాను సిద్ధంగా లేనని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎన్డీయే నేత జోరమ్ తంగ చెప్పడంతో మోడీ సిగ్గుతో ప్రచారం నుంచి తప్పుకున్నారు. మణిపూర్‌లో డజన్ల కొద్దీ క్రైస్తవ చర్చిలను తగలబెట్టారు. అలాంటి బిజెపి ప్రధానితో వేదికను ఎలా పంచుకుంటామని జోరమ్ తంగ ప్రశ్నించారు. మిజోరం క్రైస్తవుల మెజారిటీ ఉన్న రాష్ట్రం. మయన్మార్ శరణార్థుల బయోమెట్రిక్ డేటా సేకరించాలని కేంద్రం చేసిన అభ్యర్థనను మిజోరం ప్రభుత్వం పట్టించుకోలేదు. మిజో నేషనల్ ఫ్రంట్ కూడా ఏకరూప పౌర స్మృతి (యుసిసి)ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించింది. ఎన్డీయే పక్షమైనప్పటికీ మోడీ ప్రభుత్వాన్ని విశ్వాసంలోకి తీసుకోవడానికి ఎంఎన్‌ఎఫ్ సిద్ధంగా లేదు. ఈ స్థితిలో మోడీ మిజోరం పర్యటనకు దూరంగా ఉన్నారు.మిజోరంలో ప్రచారానికి దూరంగా ఉండేందుకు ప్రధానిని ప్రేరేపించిన మరొక అంశాన్ని కూడా ప్రస్తావించుకోవాలి. మిజోరం వెళితే మణిపూర్‌లో ఎందుకు పర్యటించ డంలేదన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. మే 3వ తేదీన మణిపూర్‌లో మారణహోమం ప్రారంభమైంది. నవంబర్ 3కి ఆరు నెలలు పూర్తవుతుంది. మోడీ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించలేదు. బ్రిడ్జిలు, రోడ్లు, వందేభారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపేందుకు తీరిక వుంది కానీ...డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉన్న మణిపూర్‌లో పర్యటించడానికి ప్రధానికి తీరిక దొరకలేదని ప్రతిపక్షం ఇప్పటికే ఎద్దేవా చేసింది. ఒకవేళ మోడీ మిజోరం పర్యటించినట్లయితే... పక్కనే వున్న మణిపూర్ బాధితులను పరామర్శించాలన్న విపక్షాల డిమాండ్ ఊపందుకుంటుంది. ఈ కారణంగానే మోడీ మిజోరం ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఇది మోడీకి, బిజెపి కి గట్టి దెబ్బ.

మోడీ, అమిత్ షాలు ఇప్పుడు హిందీ భాషా రాష్ట్రాల్లో బిజెపి వ్యతిరేక సెంటిమెంట్‌ను ఎలా అధిగమించాలనే అంశంపై పరిశోధనలు చేస్తున్నారు. హిందీ ప్రాంతంలోని మూడు రాష్ట్రాల్లో మత విద్వేషాలను తీవ్రం చేసే తన రెగ్యులర్ ఎజెండాకు తిరిగి వెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే మోడీ-మందిరం, సనాతన ధర్మం వంటి అంశాలను బిజెపి నేతల చేత లేవనెత్తించారు. ఈ ఎన్నికల వ్యూహంలో భాగంగానే రామక్షేత్ర అంశం తిరిగి ముందుకొచ్చింది. జనవరి 22న అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. అయితే ఈ అంశం మునుపటి లాగా ఓటర్లను ప్రభావితం చేయకపోవడం, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపలేక పోవడం బిజెపిని కలవరపెడుతోంది. అయినప్పటికీ మధ్యప్రదేశ్, ఇతర చోట్ల బిజెపి ఎన్నికల ప్రచారంలో అయోధ్య ఆలయ అంశాన్ని విస్తృతంగా ఉపయోగించారు. అక్టోబర్ 28 నుండి 30 వరకు మధ్యప్రదేశ్‌లో ప్రచారం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా లేవనెత్తిన ప్రధాన అంశం రామమందిరమే. గతంలో డిఎంకె మంత్రి సనాతన ధర్మానికి వ్యతిరేకంగా తెరపైకి రాగానే...దాన్ని ప్రధాన ఎన్నికల అంశంగా మార్చేందుకు మోడీ సహా ముఖ్య నేతలంతా సిద్ధమయ్యారు. కానీ అది కూడా తగినంత దృష్టిని ఆకర్షించలేదు. హిందీ భాష వంటి వివాదాస్పద అంశాలను తెరపైకి తెచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాన్నివ్వకపోవడం బిజెపి వర్గాలను నిరాశకు గురిచేసింది. ఇలాంటి అంశాల కంటే నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవినీతి తదితరాలపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. దీంతోపాటు కుల గణన చేయాలనే విపక్షాల డిమాండ్ కూడా చర్చనీయాంశం అవుతోంది. అయితే అధికారం, డబ్బు బిజెపికి అనుకూల అంశాలు. బిజెపి కి ఎలాంటి రాజకీయ విలువలపైనా నమ్మకం లేదు. ఎలాగైనా గెలుపు సాధించాలన్నదే లక్ష్యం.

అఖిల భారత స్థాయిలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విశాల ప్రతిపక్ష వేదిక 'ఇండియా'ను ఏర్పాటు చేసినప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ చొరవతో ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా లేకపోవడం శోచనీయం. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసేందుకు సమాజ్‌వాది పార్టీ సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న మధ్యప్రదేశ్ జిల్లాల్లో సమాజ్‌వాది పార్టీ ప్రభావం ఉంది. గతసారి ఎస్.పి కి ఒక్క సీటు వచ్చింది. నాలుగు నుంచి ఆరు సీట్లు ఇస్తే పొత్తు పెట్టుకోవచ్చని ఎస్.పి తెలియజేసింది. ఎస్.పి నేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ కూటమి ఏర్పాటు కానుందని సమాచారం. అయితే ఎస్.పి సిట్టింగ్ సీటుతో సహా ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడంతో పొత్తు కుప్పకూలింది. దాంతో అఖిలేష్ యాదవ్ మరింత ముందుకెళ్లిపోయి....లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు సీటు ఇచ్చేందుకు తాను సిద్ధంగా లేనన్నారు. దీన్ని బట్టి, కాంగ్రెస్ ఇతర పార్టీలను అంగీకరించలేకపోతోంది. వాటితో కలిసి ముందుకు సాగడం లేదన్న వాస్తవం అర్థమౌతున్నది. రాజస్థాన్‌లోనూ ఇదే పరిస్థితి. తెలంగాణ సంగతి సరేసరి. కాంగ్రెస్ ఒక్కటే బిజెపి ని గద్దె దించలేదనే రాజకీయ వాస్తవాన్ని అంగీకరించడానికి వారు ఇప్పటికీ సిద్ధంగా లేరు. లోక్‌సభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ఇదే విధానాన్ని అవలంబిస్తే ఆత్మహత్యా సదృశ్యమే అవుతుంది.

వి.బి. పరమేశ్వరన్

/'దేశాభిమాని' సౌజన్యంతో/

సందర్భం

సోషలిజమే భవిష్యత్తు కావాలి...

ఆర్. రఘు

"రానున్న కాలంలో సోషలిజమా లేక క్రూరమైన అనాగరిక సమాజమా తేల్చుకోవాల్సిన పరిస్థితి మానవాళి ముందుకు వస్తుంది" అని 150 సంవత్సరాల క్రితమే మార్క్స్ మహనీయుడు హెచ్చరించాడు. ఆ హెచ్చరిక నేటి ప్రపంచానికి, అందులో మన దేశానికి సరిగ్గా సరిపోతుంది. నేడు సాధారణ మనిషి తాను ఓ అల్లకల్లోల ప్రపంచంలో ఉన్నాననిపించడం సహజం. కానీ కొంచెం లోతుగా ఆలోచిస్తే విరుద్ధ శక్తులను తన గర్భంలో "ప్రపంచం పురిటి నొప్పులు పడుతున్నది." అన్న మార్క్స్ మాటలు ఈ రోజు పరిస్థితులకు సరిపోతాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆరంభం అయిన తరువాత 1929-30 అతి పెద్ద ఆర్థిక సంక్షోభం (గ్రేట్ డిప్రెషన్) కన్నా ఉధృతమైన, సుదీర్ఘమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న కొద్దీ మన దేశంలో లాగానే అనేక దేశాలలో పచ్చి మితవాద ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు ఏర్పడుతు న్నాయి. మానవాళి రూపొందించు కున్న ప్రగతిశీల, ప్రజాతంత్ర, లౌకిక విలువలన్నింటి మీద పైశాచిక దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద అత్యాచారాలు, అల్ప జాతులు, కులాల మీద హింస పేట్రేగిపోతు న్నది. వెరసి క్రూరమైన మధ్య యుగాలకు మళ్ళించే ప్రక్రియను ఫాసిస్టు తరహా ప్రభుత్వాలు తీవ్రత రం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 20వ శతాబ్దం చివరి వరకూ కనపడ్డ ప్రపంచశాంతి అనే లక్ష్యం రష్యాలో కార్మికవర్గ ప్రభుత్వం పతనం కావడంతో క్రమంగా మసకబారి పోయింది. రెండవ ప్రపంచ యుద్ధంలో చావు దెబ్బలు తిని అమెరికా మిన హా మిగిలిన సామ్రాజ్యవాద దేశాలు చతికిలపడ్డాయి. ఇంగ్లాండ్ ప్రపంచ అధిపత్య స్థానాన్ని అమెరికా కైవసం చేసుకున్నది. ప్రపంచ యుద్ధం ముగిసిన మరుక్షణం నుండి సోవియట్ సోషలిస్ట్ రష్యాని బలహీన పరచడానికి అమెరికా పూనుకున్నది. ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది. 1990లలో రష్యా తదితర దేశాల్లో సోషలిస్టు వ్యవస్థలు కూలిపోయిన తర్వాత 30 సంవత్సరాల పాటు అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాద దేశాల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. కానీ 2008లో అమెరికాలోనే ఆరంభమైన ఆర్థిక సంక్షోభం ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టడంతో అమెరికాతో సహా సామ్రాజ్యవాద దేశాలు, మొత్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థే కోలుకోలేని ఇరుకున పడిపోయింది. పర్యవసానంగా యుద్ధాలు, ఘర్షణలు, మారణహోమాలు ప్రపంచమంతా నిత్యకృత్యమయ్యాయి. యుఎన్‌సిహెచ్‌ఆర్ 2023 జూన్ 30 నాటికి విడుదల చేసిన సమాచారం ప్రకారం 32 దేశాలు తీవ్రమైన యుద్ధాల్లో మునిగి ఉన్నాయి. 11 కోట్ల 72 లక్షల మంది తమ దేశాలను విడిచిపెట్టి అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్టుబడిదారీ ప్రపంచాన్ని కూడగట్టడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం "నూతన ప్రచ్ఛన్న యుద్ధానికి" (న్యూ కోల్డ్ వార్-ఎన్‌సిడబ్ల్యు) తెరలేపింది. పచ్చి చైనా వ్యతిరేకత, పాశ్చాత్య దేశాలలో ఆసియా వ్యతిరేక జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం లక్ష్యంగా ఈ నూతన ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా. ఐక్యరాజ్యసమితి తో సహా అన్ని అంతర్జాతీయ వేదికల్ని అమెరికా నిర్వీర్యం చేస్తున్నది. అంతర్జాతీయ తీర్మానాలను మూర్ఖంగా ఉల్లంఘిస్తున్నది. కానీ మరోవైపు సామ్రాజ్య వాద దేశాలకు వ్యతిరేకంగా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) వంటి వేదికలు పుట్టుకొ స్తున్నాయి. ఇప్పుడు నలభై దేశాలు ఇందులో తమకు సభ్యత్వం కావాలని దరఖాస్తులు పెట్టుకున్నాయి. యుద్ధం-శాంతి,



పర్యావరణం, అసమానతలు లేని అభివృద్ధి శరణార్థుల వంటి అంశాలపై జరుగుతున్న చర్చలలో తీర్మానాలలో అంతర్జాతీయ వేదికల్లో అమెరికా ఒంటరిపాటు అవటం చూస్తున్నాం.

చరిత్ర ఏం చెబుతోంది?

పరిస్థితులు నిరంతరం మారుతూనే ఉంటాయి. కానీ చరిత్ర అనేక పాఠాలను నేటి తరాలకు నేర్పుతూనే ఉంటుంది. అందులో కొన్ని చారిత్రక ఘటనలూ, వాటి ప్రభావాలు, అవి నేర్పే గుణపాఠాలు చిరస్థాయిగా ఉంటా యి. అటువంటి ఓ మహత్తర చారిత్రక పాఠమే రష్యన్ కార్మికవర్గ మహా విప్లవం. 1917 నవంబర్ 7న జయప్రదమైన ఆ మహా విప్లవం మానవ సమాజ చరిత్రను దోపిడీ రహిత ప్రపంచం వైపు మళ్లించింది. నేడు రష్యాలో కార్మిక వర్గ రాజ్యం, సోషలిస్టు వ్యవస్థ లేనప్పటికీ ఆ విప్లవ ప్రకంపనలు ప్రపంచాన్ని కుదిపేస్తూనే ఉన్నాయి అనడం అతిశయోక్తి కాదు. యుద్ధ రహిత, శాంతియుత ప్రపంచాన్ని సృష్టించగల శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందన్న చారిత్రక సత్యాన్ని ఆ కార్మిక వర్గ విప్లవం నిరూపించింది.

ఆ విప్లవం జయప్రదం అయింది భయానకమైన మొదటి ప్రపంచ యుద్ధం సాగుతున్న కాలంలో. రెండవ ఇంటర్నేషనల్ నాయకత్వం ఆ యుద్ధానికి కారణమైన తమ తమ దేశాల పాలకుల ముందు మోకరిల్లి యుద్ధాన్ని ఆపండని ప్రాధేయపడ్డారు. ఆ సందర్భంలో లెనిన్ "పెట్టుబడి శక్తిని కూలదోయకుండా కార్మికవర్గం చేతిలోకి అధికారం మారకుండా శాంతిని సాధించలేం. సామ్రాజ్యవాద యుద్ధం నుంచి బయటపడలేం" అన్నాడు. దీనికి ఆయన కారల్ మార్క్స్ బోధనలను ప్రామాణికంగా తీసుకున్నాడు. మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థను ఆసాంతం స్కాన్ చేసి మూడు ప్రధాన లక్షణాలను గుర్తించాడు. ఒకటి-ఆర్థిక సంక్షోభాలు, రెండు-అసమాన అభివృద్ధి, మూడు-పై రెండింటి పర్యవసానంగా నిరంతరం యుద్ధాలు. '....పెట్టుబడిదారీ రాజ్యాలు దాని సాంఘిక వ్యవస్థలోని నిత్యం పెరిగే ముడి సరుకుల అవసరం, మార్కెట్లు, చౌకగా దొరికే శ్రమశక్తి వంటి పరిణామాల పర్యవసానంగా నిరంతరం యుద్ధాలకు దిగుతాయి. యుద్ధాలను నివారించాలంటే వాటి ప్రధాన కారణాన్ని నిర్మూలించాలి. అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సోషలిస్టు వ్యవస్థను నిలబెట్టాలి" అని చెప్పాడు.

ప్రపంచ శాంతి శాశ్వతంగా నిలబడాలంటే ప్రపంచంలో సోషలిజం ఒక బలమైన శక్తిగా నిర్మితం కావాలి. ఆ శక్తి ఆధునిక కార్మిక వర్గానికే ఉంటుందని మార్క్స్, ఏంగెల్స్‌లు పెట్టుబడిదారీ వ్యవస్థ ఊపందుకుంటున్న దశలోనే (19వ శతాబ్దం ఆరంభం నుండే) గ్రహించారు. 1864లో మొదట అంతర్జాతీయ కార్మిక సంస్థ (మొదటి ఇంటర్నేషనల్)ని ప్రారంభించారు. 1870ల నాటికి ఫ్రాన్స్, జర్మనీల మధ్య భీకరమైన యుద్ధం మొదలయ్యింది. ఇరు దేశాలలోనూ పెట్టుబడిదారీ పాలకులు జాతి ఉన్మాదాలను రెచ్చగొట్టి యుద్ధానికి తమ దేశ ప్రజల్లో మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తుంటే, ఇరు దేశాలలో కార్మిక వర్గం ఈ యుద్ధాల వలన శ్రామిక వర్గానికి కష్టాలే తప్ప లాభం ఉండదని, అందువలన ఇరు దేశాల కార్మికులనూ కార్మిక వర్గ అంతర్జాతీయతపై నిలబెడదామని, యుద్ధాన్ని వ్యతిరేకిద్దామని సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. సకల దేశ కార్మికులారా ఏకం కండు...జయించడానికి ఓ ప్రపంచముంది" అని ప్రపంచ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. యుద్ధం-శాంతి సమస్యకు శాశ్వత ముగింపుని వివరిస్తూ "ఆర్థిక కష్టాలు, రాజకీయ చేతగానితనం సృష్టించే గత సమాజాలకు భిన్నంగా ఓ నూతన సమాజం మొగ్గ తొడుగుతున్నది. దాని అంతర్జాతీయ విధానం శాంతి. కారణం (ప్రతి దేశంలో) దాని జాతీయ పాలకులు ఒకరే. - వారే శ్రామికులు" అని స్పష్టం చేశారు. కాగితంపై ఈ రాతల సిరా ఆరకముందే 1871లో పారిస్ కార్మికులు కార్మిక రాజ్య స్థాపన (పారిస్ కమ్యూన్) చేసి 72 రోజులపాటు పాలించారు. భరించలేని పెట్టుబడిదారీ వర్గం, తన ఆగర్భ శత్రువులైన ఫ్యూడల్ పాలకులతో కలిసి రక్తపుటేరుల్లో ముంచి సంబరాలు చేసుకున్నారు. కానీ వారి సంతోషం తెల్లారకుండానే రష్యాలో కార్మిక వర్గం విప్లవాలను ఆవిష్కరించింది. 1905 విప్లవాన్ని అణిచివేసినా మరల 12 సంవత్సరాలలోనే మహత్తర శ్రామిక విప్లవాన్ని జయప్రదం చేసి తొలి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది రష్యన్ కార్మిక వర్గం. అధికారంలోకి రాగానే కార్మిక రాజ్యం ప్రపంచ యుద్ధం నుండి వైదొలుగుతూ ప్రకటన గావించింది. మొదటి ప్రపంచ యుద్ధాన్ని తొలి కార్మిక రాజ్యం అంతం చేసింది. 20 సంవత్సరాలు కూడా తిరగకుండా మరలా వచ్చిన రెండో ప్రపంచ యుద్ధంలో (1939-45) సగం కాలం సామ్రాజ్యవాదం తొలి సోషలిస్ట్ రాజ్యం సోవియట్ రష్యాను కూల్చడానికే వెచ్చించింది. వీరోచితమైన ఎర్రసైన్యం, అశేష ప్రజా బలంతో హిట్లర్‌ని మట్టి కరిపించింది. ఫాసిస్టు యుద్ధం నుండి ప్రపంచాన్ని విముక్తి చేసింది. ఆ విధంగా యుద్ధాలనే కాదు, ఫాసిజాన్ని కూడా ఓడించగలిగిన శక్తి కమ్యూనిజానికి, కార్మికవర్గ విప్లవాలకే వుంటుందని రష్యన్ కార్మికవర్గ మహావిప్లవం నిరూపించింది.

సోషలిజం సాధనే లక్ష్యం కావాలి...

అందువలన రష్యన్ కార్మిక వర్గ మహా విప్లవ స్ఫూర్తితో కార్మిక వర్గాన్ని విప్లవోన్ముఖులను చేయడమే ప్రధాన కర్తవ్యంగా కృషి ద్విగుణీకృతం కావాలి. అమెరికా తో సహా అన్ని పారిశ్రామిక, అభివృద్ధి చెందిన దేశాలలో సైతం పెట్టుబడిదారీ వ్యవస్థ ఇంక ఫలితాలనివ్వ లేవన్నది జనానికి తెలిపోతున్నది. ప్రత్యామ్నాయం కోసం ముఖ్యంగా యువత వెతుకులాడుతున్న తరుణమిది. కార్మిక, ఉద్యోగ, శ్రామిక పోరాటాలు విస్తృతమవుతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం చూపలేని స్థితికి మన దేశంలో లాగానే అనేక దేశాల్లో పాలకులు చేరుకున్నారు. రష్యాలో సోషలిస్టు వ్యవస్థ తొలి కార్మిక రాజ్యం కూలి ముప్పై సంవత్సరాలు గడిచిందో లేదో సోషలిజం తిరిగి ప్రపంచ ఎజెండాలోకి వచ్చేసింది. ఆకలి, పేదరికం, నిరుద్యోగం, అవిద్య, ఆర్థిక అసమానతలు లేని, మనిషిని మనిషి దోపిడీ చేయని ఓ ఉన్నత ప్రగతిశీల మానవ సమాజం సోషలిజంలోనే సాధ్యమవుతుందన్న స్పృహ ప్రపంచానికి కలగడం మొదలైంది. ఈ స్థితిలో ఐక్య పోరాటాలు, విశాల ఉద్యమాలు పెంపొందించడమే మన కర్తవ్యం.

/ వ్యాసకర్త సిపియం కృష్ణా జిల్లా పూర్వ కార్యదర్శి,
సెల్: 9490098422 /

పోరాటం

1000 రోజుల విశాఖ స్టీల్ పోరాటం



సిహెచ్. నర్సింగరావు

'విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపేస్తున్నాం.' అని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించే వరకు మా పోరాటం కొనసాగుతుందని వెయ్యి రోజులకు ముందే విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ సమక్షంలో ప్రకటించాము. పెద్ద దీక్షా శిబిరం వేస్తున్నారని కొందరు ఆశ్చర్యపోయారు. పోరాట కమిటీ లోని కొంత మంది సభ్యులతో సహా ఎంత కాలం కొనసాగించగలం? అని ఆనాడు అనుమానాలు వచ్చాయి. గుర్తింపు సంఘంలో వున్న సిఐటియు పోరాటాలపై అకుంఠిత విశ్వాసం గల సంస్థ. అందువల్లనే ఈ విషయాన్ని కుండ బద్దలు కొట్టినట్లు సిఐటియు నాయకత్వం స్పష్టంగా ప్రకటించింది. వెయ్యి రోజులైనా చెక్కు చెదరకుండా ఈ ఉద్యమం సాగడానికి కారణం ఏమిటి? 32 మంది ప్రాణాల బలిదానంతో విశాఖ స్టీల్ ఏర్పడింది. ఆనాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులదే కీలక పాత్ర. 52 మంది కమ్యూనిష్టు ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు రాజీనామా చేశారు. 68 గ్రామాలలో నివసించే ప్రజలు ఇళ్ళను, 20 వేల ఎకరాల భూములను త్యాగం చేశారు. ప్రాణాలు ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి పెంచారు. కేంద్ర ప్రభుత్వం ఆనాడు కేవలం రూ. 5 వేల కోట్ల లోపే పెట్టుబడి పెట్టింది. కానీ ఈనాడు స్టీల్‌ప్లాంట్ విలువ 3 లక్ష కోట్లకు పైగా పెరిగింది. దీనిని కాపాడుకోవడానికి విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు, పరిసరప్రాంత ప్రజలు, రాష్ట్ర ప్రజల మద్దతుతో అకుంఠిత దీక్షతో నిలబడ్డారు. పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో ఐక్యత సాధించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఏర్పడింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో నవంబరు 8వ తేదీ నాటికి పోరాటం ప్రారంభించి వెయ్యి రోజులు అయ్యింది. ఆ రోజు విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదురుగా కూర్మనపాలెం జాతీయ రహదారి దిగ్బంధనం జరుగుతుంది.

బిజెపి కేంద్ర ప్రభుత్వం 27.1.2021న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నూరు శాతం అమ్మివేస్తామని ప్రకటించారు. దక్షిణ కొరియా దేశానికి చెందిన పోస్కో కంపెనీకి అమ్మి కమీషన్ కొట్టేయాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు పథకం వేశాయి. పోరాట కమిటీ ఆధ్వర్యంలో అమ్మకానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకోగలిగాము. నూరు శాతం అమ్మకం జరగాలంటే మొదట విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన అన్ని ఆస్తుల విలువ లెక్కలు కట్టాలి. ప్లాంట్‌లోని యంత్రాలు, భవనాలు, సామానులు, టౌన్‌షిప్, దేశంలోని అన్ని మార్కెట్ యార్డ్‌లు, దానిలో స్టీల్, మాదారం, జగ్గయ్యపేట గనులతో సహా అన్ని ఆస్తులకు విలువ కట్టాలి. విలువ కట్టడానికి కేంద్ర ప్రభుత్వం రెండు కమిటీలు వేసింది. ఈ కమిటీలు ప్రత్యక్షంగా ప్రతి ఆస్తిని పరిశీలించి లెక్కలు వేయాలి. రెండేళ్ళ క్రితం ఈ కమిటీ హెలికాప్టర్‌లో బ్లాస్ట్ ఫర్నేస్ వద్ద దిగబోతున్నదని సమాచారం రావడంతో వేలాది మంది స్టీల్‌ప్లాంట్ కార్మికులు అక్కడికి చేరారు. హెలికాప్టర్ వెనక్కి వెళ్ళింది. తిరిగి రాలేదు. విలువ కట్టిన తరువాత రెండవ దశ ఉంటుంది. విలువ ఆధారంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కొనడానికి ఆసక్తి వున్నవారు ముందుకు రావాలని రెండు నెలల ముందు పత్రికా ప్రకటన చేయాలి. విలువ కట్టలేదు కాబట్టి ఈ ప్రకటన రాలేదు. మూడవ దశ బిడ్డింగ్ (అమ్మకం). అమ్మకం షరతులు ఉంటాయి. మొదటి, రెండు దశలు కాలేదు కాబట్టి మూడవ దశ ప్రసక్తే రాలేదు.

విశాఖ స్టీల్ ఆమ్మకం సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వానికి తత్వం బోధపడింది. అందువల్ల సంవత్సరం నుంచి విశాఖ స్టీల్‌ను దెబ్బ తీయడానికి బిజెపి ప్రభుత్వం దొడ్డిదార్లు వెతుకుతున్నది. 2021-22లో విశాఖ స్టీల్‌కు నికర లాభాలు రూ. 940 కోట్లు వచ్చాయి. తరువాత సంవత్సరం ముడిసరుకు కొనడానికి ఆ డబ్బులు వుంచకుండా బ్యాంకులకు అప్పులు చెల్లించారు. ముడి సరుకులు కొనడానికి డబ్బులు లేవనే వంకతో విశాఖ స్టీల్ ఉత్పత్తి 40 శాతం తగ్గించారు. దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్లకు లాభాలు వచ్చాయి. విశాఖ స్టీల్‌కు రూ. 3900 కోట్లు నష్టాలు వచ్చాయి. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్లకు స్వంత గనులున్నాయి. విశాఖ స్టీల్‌కు 40 సంవత్సరాల నుంచి ఎన్ని పోరాటాలు చేసినా స్వంత గనులు ఇవ్వడానికి కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు నిరాకరించాయి. ఈ ప్లాంట్ ప్రధాన సమస్య ఇదే. ఈ సమస్యను పరిష్కరించకుండా ప్లాంట్‌ను నిలువునా నాశనం చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఈ విషయాలను పక్కదారి పట్టించడానికి బిజెపి యం.పి. జి.వి.ఎల్ నరసింహారావు "విశాఖ స్టీల్"ను ప్రైవేట్ చేయడం లేదని, పూర్వ వైభవం తెస్తామని ఇటీవల ప్రకటించారు. ఇప్పుడు మూసివేసిన బ్లాస్ట్ ఫర్నేస్-3ను జిందాల్ కంపెనీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు లేఖ రాశారు. బిఎఫ్-3ను జిందాల్‌కు అప్పగించడం అంటే దొడ్డి దారిన విశాఖ స్టీల్‌ను ప్రైవేట్‌కు అప్పగించడమే. పోరాట కమిటీ దీనిని తీవ్రంగా వ్యతిరేకించడంలో కేంద్ర ప్రభుత్వం వెనుక్కు తగ్గింది. ఇవి బిజెపి మోసపూరిత ప్రకటనలు. బిజెపి మోసాలను ప్రజలకు వివరించడం మన కర్తవ్యం. ప్రజల మధ్య మత వైషమ్యాలు రెచ్చగొట్టి, కుల చిచ్చులు పెట్టి పాలించాలని బిజెపి భావిస్తున్నది.

ఈ వెయ్యిరోజుల పోరాటంలో రాష్ట్ర ప్రజలు, వివిధ సంఘాలు, సంస్థలు విశాఖ స్టీల్‌కు అపూర్వ మద్దతు పలికాయి. కానీ ప్రధాన రాజకీయపార్టీలు నాటకాలాడాయి. బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనే నిర్ణయం దుర్మార్గం. రాష్ట్రంలోని అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేన పార్టీలు విశాఖ స్టీల్ ఉద్యమానికి పైకి మద్దతు ఇస్తునే

డ్రామాలు ఆడారు. పార్లమెంట్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ చేస్తారా అని ప్రశ్నించడం, బిజెపి మంత్రులు విశాఖ స్టీల్ ను ప్రైవేట్ చేసి తీరుతామని ప్రకటించడం దొంగనాటకం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వంతగనులు ఎందుకివ్వరు? అని ఒక్క రోజైనా పార్లమెంట్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్, టిడిపిలు బిజెపిని ప్రశ్నించారా? బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులన్నిటికీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్, టిడిపిలు మద్దతు ఇచ్చాయి. మా పోరాటాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల మద్దతుతో, కార్మికుల పట్టుదలతో ఈ ఉద్యమం ఎంతకాలమైనా సాగుతుందని విశ్వాసం కలిగింది. కమ్యూనిస్టులు ఒక్కరే 1966 "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" ఉద్యమం నుండి నేటి వరకు నికరంగా, నిజాయితీగా విశాఖ స్టీల్ పక్షాన నిలబడ్డారు. బిజెపి ప్రైవేటీకరణ విధానాలను ఓడించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో పాటు రైల్వే, విద్యుత్, ఆయిల్ రంగం, బ్యాంక్, ఇన్సూరెన్స్‌తో సహా అన్ని రంగాలను కాపాడుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులకు మేనేజర్లు మాత్రమే. ప్రభుత్వ రంగం అంటే ప్రజల ఆస్తి. ప్రజల ఆస్తులను అమ్మే అధికారం వీరికి ఎవరిచ్చారు? ప్రభుత్వ రంగ పరిశ్రమలంటే వీరి తాత ముల్లె కాదు.

విశాఖ స్టీల్‌తో పాటు ఛత్తీస్‌గఢ్ లోని ఒక మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన "నగర్‌నార్" స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుకు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బిడ్డింగ్ కూడా పూర్తయింది. జిందాల్ స్టీల్ బిడ్డింగ్‌లో నెం.1గా వచ్చింది. ఈ లోగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. నగర్‌నార్ స్టీల్‌ప్లాంట్‌ను దేశానికి అంకితం చేయడానికి వచ్చిన రోజే సెప్టెంబరు 2023లో ఛత్తీస్‌గఢ్ లోని బిజెపి ఏతర రాజకీయ పార్టీలన్నీ బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం తోకముడిచి నగర్‌నార్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ చేయటం లేదని అమిత్‌షా రాయిపూర్ వచ్చి ప్రకటించారు. పోరాడితేనే ప్రభుత్వరంగ పరిశ్రమలు కాపాడుకోగలమని నగర్‌నార్, విశాఖ స్టీల్‌ప్లాంట్లు రుజువు చేశాయి. గతంలో సేలం, దుర్గాపూర్ (ఎల్లాయి) స్టీల్‌ప్లాంట్ల అమ్మకాలను పోరాటం ద్వారానే ఆపగలిగాం. పోరాటంతోనే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోగలం. ఈ పోరాటాలను యావత్ కార్మికవర్గం మరింత ఉధృతం చేయాలని కోరుతున్నాం.

/వ్యాసకర్త విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్/

సిఐసిగా హీరాలాల్ ప్రమాణ స్వీకారం

- సుప్రీంకోర్టు ఆదేశాల్లో భాగంగా నియామకం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : ప్రధాన సమాచార కమిషనర్ (సిఐసి)గా హీరాలాల్ సమరియా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాజా నియామకంతో సిఐసి బాధ్యతలు చేపట్టిన తొలి దళిత వ్యక్తిగా హీరాలాల్ సమరియా నిలిచారు. సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్లలో (ఎస్ఐసిలు) ఖాళీలను భర్తీ చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తాజా నియామకం జరిగింది. ఖాళీల భర్తీ చేయని పక్షంలో ఆర్‌టిఐ చట్టం-2005కు జీవం లేనట్లేనని సిజెఐ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.

అదానీ వివాదంపై పిల్స్ లిస్టింగ్ పిటిషన్‌ను పరిశీలిస్తామన్న సుప్రీం

న్యూఢిల్లీ : స్టాక్ ధరల తారుమారుకు అదానీ (గ్రూప్) ప్రయత్నించిందన్న ఆరోపణలకు సంబంధించి చిన్న ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలను విచారించే అంశాన్ని లిస్టింగ్‌లో పెట్టడంపై రిజిస్ట్రీ పరిశీలిస్తుందని సుప్రీం కోర్టు సోమవారం తెలిపింది. ఆగస్టు 28న ఈ పిటిషన్లను విచారించాల్సి వుండగా, కానీ అప్పటి నుండి వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు. దీనిపై రిజిస్ట్రీతో మాట్లాడతామని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు. అదానీ (గ్రూప్) పాల్పడిన స్టాక్ మార్కెట్ అవకతవకల ఆరోపణలపై జరుగుతున్న దర్యాప్తు స్థితిగతుల గురించి తెలియజేయాల్సిందిగా జులై 11న సెబీని సుప్రీం కోరింది. దర్యాప్తు పూర్తి చేసేందుకు ఆగస్టు 14వరకు గడువు ఇచ్చింది. అనంతరం సెబి ఒక నివేదికను అందజేసింది. పన్నులకు స్వర్గధామాలుగా భావించే దేశాల నుండి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపింది.

రాజస్థాన్‌లో ఉత్సాహంగా సిపిఎం అభ్యర్థుల నామినేషన్లు

అనుప్ గఢ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న శోభా సింగ్ ఢిల్లోన్, కార్యకర్తలు

సర్దార్‌షహర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి చాగన్ లాల్ చౌదరి

జైపూర్ : రాజస్థాన్‌లోని పలు నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. ర్యాలీలు, ప్రదర్శనలు చేస్తూ పెద్దఎత్తున ప్రజానీకం ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. అనుప్ గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి శోభా సింగ్ ఢిల్లోన్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఎం నాయకులు విక్రమ్ సింగ్, శ్యోపత్ రామ్, గుర్చరణ్ సింగ్ మోడ్ తదితరులు ప్రసంగించారు. సర్దార్‌షహర్ నుండి సిపిఎం అభ్యర్థిగా చాగన్ లాల్ చౌదరి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తు ఖరారు

- కొత్తగూడెంతో పాటు రెండు ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తు ఖరారైంది. కొత్తగూడెం అసెంబ్లీ స్థానంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలివ్వడానికి కాంగ్రెస్ ప్రకటించింది. దీనికి సిపిఐ అంగీకరించింది. సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌కు వచ్చిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఎఐసిసి నాయకులు దీపాదాస్ మున్షి, విష్ణుదాస్ తదితరులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డితో సుమారు గంటసేపు సమావేశమయ్యారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఎఐసిసి ఆదేశాల మేరకు సిపిఐతో ఒప్పందానికి వచ్చామని చెప్పారు. దేశ రాజకీయాలు ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయని, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ఇండియా కూటమిగా ఎన్నికలకు వెళ్లి ఎన్‌డిఎ కూటమిని ఓడిస్తామన్నారు. సిపిఐకి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు అధికారంలోకి వచ్చాక రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. కొత్తగూడెంలో సిపిఐ గెలిచేందుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతిస్తుందని చెప్పారు. శాసనసభ, శాసనమండలిలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొత్తుల విషయమై సిపిఎంతోనూ చర్చలు కొనసాగుతున్నాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రెండు పార్టీల నాయకులు మాట్లాడుకుంటామని రేవంత్ చెప్పారు.

మరో ఇద్దరు సిపిఎం అభ్యర్థులు ఖరారు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పోటీ చేస్తున్న 17 నియోజకవర్గాల్లో ఇప్పటికే 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో ఇద్దరు అభ్యర్థులు ఖరారయ్యారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టంచేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్ నుంచి తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు స్వరాజ్యం కోడలు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, నల్లగొండ నుంచి సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బరిలో ఉంటారని చెప్పారు. మరో స్థానం కోదాడ అభ్యర్థిని మంగళవారం మధ్యాహ్నంలోగా ప్రకటిస్తామని తెలిపారు. గతంలో సిపిఎం ప్రాతినిధ్యం వహించిన మునుగోడు, ఇల్లెందు, మహబూబ్‌నగర్ జిల్లా కొల్లపూర్ నియోజకవర్గం నుంచి కూడా పోటీపై నాయకత్వం చర్చలు జరుపుతోందన్నారు. గతంలో తాము 17 స్థానాల్లోనే పోటీ చేస్తామని ప్రకటించామని, వాటిని 21 స్థానాలకు పెంచాలని నిర్ణయించామని తెలిపారు.

పంజాబ్ మంత్రిని అరెస్ట్ చేసిన ఇడి

చండీగఢ్ : పంజాబ్ న్యాయశాఖ మంత్రి జస్వంత్ సింగ్ గజ్జన్ మజ్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. పంజాబ్‌లోని బహిరంగ సభ నుంచి జస్వంత్ సింగ్‌ను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏ కేసులో అరెస్ట్ చేశారన్న సమాచారం తెలియాల్సి వుంది. జస్వంత్ సింగ్ పంజాబ్‌లోని అమర్‌ఘర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రూ.41 కోట్ల బ్యాంక్ మోసం కేసులో గతేడాది సెప్టెంబర్‌లో ఆప్ ఎమ్మెల్యే జస్వంత్ సింగ్ నివాసంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) సోదాలు చేపట్టిన సంగతి తెలిసిందే.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
విజయవాడ మెయిన్ బ్రాంచ్ (13340), విజయవాడ, ఆంధ్రప్రదేశ్. 0866-2567779, 9440905155

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

దిగువ వారికి:
(1) శ్రీ గుబ్బల బాబు (ఋణగ్రహీత), తండ్రి: జి. రామస్వామి, డి.నెం 43 106 1 15, 5వ లేన్, ఎఎస్ఆర్ రాజు రోడ్డు, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరా నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015.
(2) శ్రీమతి గుబ్బల గీతా భవాని (సహ-ఋణగ్రహీత), భర్త: గుబ్బల బాబు, డి.నెం 43 106 1 15, 5వ లేన్, ఎఎస్ఆర్ రాజు రోడ్డు, అజిత్‌సింగ్‌నగర్, ఇందిరానగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-520015.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయవాడ మెయిన్ బ్రాంచ్ నుండి
శ్రీ గుబ్బల బాబు & శ్రీమతి గుబ్బల గీతా భవాని పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలుపుకొని బకాయి మొత్తం	వడ్డీ రేటు
MSME అకౌంట్ నెం. 33401400002210	రూ.2,80,000/- తేది: 31-03-2015	రూ. 2,84,792.50/-	13.50%
HL అకౌంట్ నెం. 33409330000051	రూ.38,00,000/- తేది: 08-07-2020	రూ. 37,71,756.91/-	11.85%
HL అకౌంట్ నెం. 33409340001045	రూ.7,50,000/- తేది: 01-09-2020	రూ. 7,07,571.83/-	11.40%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29.10.2023 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4764121.24/- (అక్షరాల నలభై ఏడు లక్షల అరవై నాలుగు వేల నూట ఇరవై ఒక్క రూపాయలు మరియు ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, విజయవాడ సబ్-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ గ్రామం భాగం, ఆర్.ఎస్.నెం. 47/2, 47/3, ప్లాట్ నెం.15,16,17 నందు మొత్తం 222.22 చ॥గ॥లలో ఉత్తరంవైపు 116.67 చ॥గ॥ లేదా 97.55 చ॥మీ॥ స్థలంలో గ్రౌండ్, 1వ అంతస్తు, 2వ అంతస్తు ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం : కల్లేపల్లి విజయరామరాజు ప్లాట్ నెం. 17 భాగం, పడమర : 30.0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: కొప్పరపు శివరామకృష్ణ ప్లాట్ నెం.18.
తేది:30.10.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
రామలింగేశ్వర నగర్ బ్రాంచ్ (3187) కృష్ణలంక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520013, ☎ 0866-2491558, 8331015695

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

దిగువ వారికి:
(1) శ్రీ ప్రొద్దుటూరి చిన్న శ్రీనివాస్ (ఋణగ్రహీత), తండ్రి: పి. బబుల్ సాహెబ్, 29-172/1 శివపార్వతి నగర్, యనమలకుదురు, విజయవాడ-520007.
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయవాడ రామలింగేశ్వరనగర్ బ్రాంచ్ నుండి
శ్రీ ప్రొద్దుటూరి చిన్న శ్రీనివాస్ పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలుపుకొని బకాయి మొత్తం	వడ్డీ రేటు
మార్టుగేజ్ అకౌంట్ నెం. 3187605000014	రూ.20,00,000/- తేది: 18.03.2021	రూ. 18,05,449.43/-	15.00%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 16.10.2023 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.18,05,449.43 /- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు నలభై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, విజయవాడ పటమట ఎస్ఆర్ఒ, పెనమలూరు, యనమలకుదురు గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.24-96, ఆర్.ఎస్.నెం. 5/2 నందు మొత్తం 71.05 చ॥గ॥ లేదా 59.04 చ॥మీ॥ స్థలం మరియు అందులో గ్రౌండ్, 1వ అంతస్తు, 2వ అంతస్తు గల బిల్డింగ్. హద్దులు: తూర్పు: షేక్ మస్తాన్ బీ ఆస్తి, దక్షిణం: వేట వెంకటలక్ష్మి ఆస్తి, పడమర : 150 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: పాణెం గలీబ్ సాహేబ్ ఆస్తి.
తేది:20.10.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

చత్తీస్‌గఢ్ సిఎంకు రూ.508 కోట్లు ఇచ్చా..

- మహాదేవ్ బెట్టింగ్ యాప్ ఓనర్ వీడియో వైరల్!

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ బఘేల్ ప్రోత్సాహంతోనే మహాదేవ్ బెట్టింగ్ యాప్‌ను రూపొందించానని, సిఎం సహాయకులకు ఇప్పటివరకు రూ.508 కోట్లు ఇచ్చానని ఆ యాప్ ఓనర్ సుభమ్ సోని ఆరోపించారు. భిలాయ్‌లో తన సహచరులు అరెస్టైన సమయంలో సీఎం భూపేశ్ తనని దుబాయ్‌కి పారిపోవాలని సలహా ఇచ్చినట్లు ఓ వీడియోలో చెప్పాడు. బిజెపి పేరుతో ఉన్న ఓ ఎక్స్ ఖాతాలో మహాదేవ్ బెట్టింగ్ యాప్ ఓనర్ సుభమ్ సోని మాట్లాడిన వీడియోను పోస్ట్ చేశారు. శుభమ్ సోని చేసిన ఆరోపణలను సిఎం భూపేష్‌బఘేల్ ఖండించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని, ఎన్నికల వేళ తన ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని విమర్శించారు.

పోలింగ్‌కు ముందు ఐఇడి పేలుడు

- బిఎస్ఎఫ్ కానిస్టేబుల్, పోలింగ్ ఏజెంట్లకు గాయాలు

రాయ్‌పూర్ : చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ మంగళవారం జరగనుండగా, సోమవారం కాంకేర్‌లో మావోయిస్టులు ఐఇడి పేల్చివేశారు. ఈ దాడిలో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ ప్రకాష్ చంద్, మరో ఇద్దరు పోలింగ్ అధికారులు గాయపడ్డారు. కాంకేర్ జిల్లాలోని క్యాంప్ మర్బెద నుంచి బిఎస్ఎఫ్, జిల్లా అధికారుల బృందం రెంగఘాటి రెంగగొండి పోలింగ్ కేంద్రానికి పోలింగ్ టీమ్‌తో కలిసి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. 90 మంది సభ్యులు కలిగిన చత్తీస్‌గఢ్ అసెంబ్లీకి ఈనెల 7, 17 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది.

పోరాటాన్ని కొనసాగించు..

- ప్రబీర్ పుర్కాయస్థ స్వీయ జీవిత చరిత్ర

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ పోర్టల్ వ్యవస్థాపక సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థ స్వీయ జీవిత చరిత్ర 'కీపింగ్ అప్ ది గుడ్ ఫైట్' పేరుతో వెలువడింది. దేశాన్ని ప్రభావితం చేసిన సంఘటనలతోపాటు ఆయన జీవిత కథను, ఆ మార్గంలో ఆయన నేర్చుకున్న పాఠాలను 200పేజీలతో వెలువడిన ఈ పుస్తకం మనకు తెలియచేస్తుంది. అధికార మదాన్ని దీటుగా ఎదురొడ్డి నిలిచిన జాతి కథతో పుర్కాయస్థ జీవిత కథ పెనవేసుకుంది. ఆయన మాటల్లోనే చెప్పాలంటే, "భారత రిపబ్లిక్‌కు ఎంత వయస్సు వుందో నాకు కూడా అంతే వయస్సు వుంది. ఈ 75ఏళ్ల జీవితంలో నేను నేర్చుకున్న వాటిని గురించి సూటిగా చెప్పాలంటే, 'సుసంపన్నమైన, వైవిధ్యభరిత మైన నా దేశంలో ఎలా భాగం కావాలో నేర్చుకున్నాను, అదే స్థాయిలో, అద్భుతమైన, మరింత సంక్లిష్టమైన ఈ ప్రపంచంలో భాగం కావడం నేర్చుకున్నా, అందరి కోసం మరింత మెరుగైన ప్రపంచాన్ని నిర్మించేందుకు పోరాడాల్సిన అవసరం వుందని గుర్తించా." అంటారు.

1975 ఎమర్జన్సీ సమయంలో పట్టపగలే కిడ్నాప్ అయినపుడు కానీ, ఈ ఏడాది అక్టోబరు 3న అరెస్టయినప్పుడు గానీ ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, తాను బాధితుడిని అనే కోణం నుండి చూసుకోవడానికి ఇష్టపడనని ప్రబీర్ పుర్కాయస్థ అంటారు. ఎందుకంటే, చరిత్ర సృష్టిలో భాగస్వామ్యాన్ని బాధితతత్వం దోచేస్తుంది, మనల్ని కేవలం చరిత్రలో వస్తువులుగా మార్చేస్తుంది. దానికి బదులుగా, చరిత్ర సృష్టికర్తలుగా ప్రజలు వుండాలని నేను అనుకుంటాను. ఆ రోజున అధికారంలో వున్న ప్రభుత్వం వ్యక్తులపై, సంస్థలపై ఆధిపత్యం చెలాయించినట్లు కనిపిస్తుంది. కానీ అంతిమంగా చరిత్రను నిర్ణయించేది ప్రజలే" అని ఆయన ఉద్ఘాటించారు.

సరళమైన, స్పష్టమైన భాషతో సాగిన ఈ జీవిత చరిత్ర కథనం ఎక్కడా బోర్ కొట్టదు, తనకు తాను గురించి గొప్పలు చెప్పుకోదు. తన జీవితంపై యోధుని పరిశీలనగా వుంటుంది. తన జీవితాన్ని తీర్చిదిద్దిన వారి గురించి వుంటుంది. తన పట్ల సరిగా వ్యవహరించని వ్యక్తులను కూడా విలన్లుగా చిత్రీకరించలేదు. వారందరూ కేవలం పరిస్థితులకు బానిసలనే ఆయన వ్యాఖ్యానిస్తారు. సైన్స్, టెక్నాలజీ, రాజకీయాలు ఈ మూడు రంగాలు తనకు ఎంతో ఇష్టమైనవని ఆయన అంటారు. 'ప్రతి తరం ఎమర్జన్సీని ఎదుర్కొనాల్సిందేనా' అన్న శీర్షికతో గల అధ్యాయంతో ఈ పుస్తకం ప్రారంభమవుతుంది. ప్రజల మౌనాన్ని అంగీకారంగా భావించరాదని ఆయన చివరగా హెచ్చరిస్తారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే ఈ స్వీయ చరిత్రను రచించారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
సత్యమేవ జయతే
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/94/2017 in OA/519/2016

(1) కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా వర్సెస్ M/s. జై జవాన్ ఇండస్ట్రీస్ & ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.519/2016 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 30.01.2017 తేదిన జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.33,14,262.23/- (అక్షరాల ముప్పై మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల అరవై రెండు రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.94/2017 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s. జై జవాన్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: ఉత్తంవల్లి ఎలీష్ రాజు, డి.నెం. 1-135-B, శివగంగా, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
(CD-2) శ్రీ. ఉత్తంవల్లి ఎలీష్ రాజు, తండ్రి: లేటు గోపాల రావు, డి.నెం. 20-579/3, లక్ష్మణరావుపురం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
(3) తేది 20.09.2023 నాటికి బకాయి రూ. 2,73,57,431.73/- (తేది 20.09.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 15.11.2023 సా॥ 4 గం.ల వరకు వేలం తేది: 17-11-2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్ (దిగువున చూడండి)	484 చ॥గ॥ లోని జి+1 అంతస్తుల ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్	రూ. 19,20,000	రూ. 1,92,000	రూ. 1,00,000	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, మచిలీపట్నం-II బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 209272946, IFSC Code:CNRB0013347 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 16.11.2023 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ ఎల్ నాగ శివ కృష్ణ, సీనియర్ మేనేజర్ (మొబైల్ నెం.9440905129), ఇ-మెయిల్ ఐడి:cb13347@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ : కృష్ణా జిల్లా, మచిలీపట్నం ఎస్ఆర్ఒ, మచిలీపట్నం టౌన్, కాలేఖాన్ పేట, శివగంగ, బందర్ వెస్ట్, మున్సిపల్ వార్డు నెం. 1, ఆర్.ఎస్.నెం. 369 నందు ఎ. 5.71 సెంట్లు, ప్లాట్ నెం.26A, సమీప డి.నెం. 1/142-3-19, మొత్తం ఎ. 0.10 సెంట్లు విస్తీర్ణంలో 484 చ॥గ॥ విస్తీర్ణం గల (404.624 చ॥మీ॥) స్థలం యొక్క హద్దులు: తూర్పు: మురారి బాబురావు మరియు బండ్ల సాంబశివరావు ఇల్లు, భూమి, దక్షిణం: 2వ అమ్మకందారుని భూమి, పడమర: కొంగిటాల శ్రీరాములు ఇల్లు, భూమి, ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు. Location co-ordinates: 16.159440, 81.107215.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.20-09-2023న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు 'సుప్రీం' నోటీసులు

- న్యూస్‌క్లిక్‌పై దాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలు విజయవంతం : ఎఐకెఎస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్త, హెచ్‌ఆర్ విభాగం చీఫ్ అమిత్ చక్రవర్తి తమ ఇటీవల అరెస్టును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) కింద ఢిల్లీ పోలీసులు తమను అరెస్టు చేయడాన్ని సమర్ధిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసును అత్యవసర విచారణ కోసం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ముందు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రస్తావించారు. ఈ కేసు సోమవారం విచారణకు వచ్చినప్పుడు, ధర్మాసనం ఢిల్లీ పోలీసుల ప్రతిస్పందనను కోరుతూ రెండు పిటిషన్లకు సంబంధించి నోటీసు జారీ చేసింది. పిటిషనర్ల తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. 'అరెస్టుకు సంబంధించిన ఆధారాలను రాతపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన పంకజ్ బన్సల్ తీర్పును విస్మరించారు. అరెస్టు మెమో చూడండి. ఏమీ అందించబడలేదు' అని పేర్కొన్నారు. జస్టిస్ గవాయ్ జోక్యం చేసుకుని 'సెలవు ముగిసిన వెంటనే మేము ఈ పిటిషన్‌ను తీసుకుంటాం' అని చెప్పారు. 'వైద్య కారణాలపై మధ్యంతర ఉత్తర్వులు కోసం ఒక దరఖాస్తు కూడా ఉంది. పిటిషనర్ పుర్కాయస్థ వయసు 71 ఏళ్లు' అని కపిల్ సిబల్ తెలిపారు. ప్రధాన పిటిషన్లతోపాటు మధ్యంతర ఉపశమనం కోసం దాఖలు చేసిన దరఖాస్తును కూడా అదేరోజు విచారిస్తామని జస్టిస్ గవాయ్ తెలిపారు.

నిరసనలు విజయవంతంపై ఎఐకెఎస్ అభినందన

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపు మేరకు న్యూస్‌క్లిక్ మీడియా సంస్థపై జరిగిన అన్యాయమైన దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలను విజయవంతం చేసినందుకు రైతులను అఖిలభారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అభినందించింది. 'న్యూస్‌క్లిక్‌పై ఎఫ్‌ఐఆర్‌లో రైతుల ఉద్యమం దేశ వ్యతిరేకమని, విదేశీ, తీవ్రవాద శక్తులు నిధులు సమకూరుస్తున్నాయని నిరాధారంగా ఆరోపించింది. నిబద్ధత, దేశభక్తి కలిగిన రైతుల పోరాటాన్ని అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం ఇది. వ్యవసాయం, మండీలు, ఆహార పంపిణీపై నియంత్రణను కార్పొరేట్ దిగ్గజాలకు అప్పగించడానికి రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాల వెనుక మోసపూరిత అజెండాను రైతులు చారిత్రాత్మక ఉద్యమం ద్వారా తిప్పికొట్టారు. ఆ ఉద్యమంపై కేంద్రం చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పికొడుతూ రైతులు మరోసారి ఐక్యంగా ఉద్యమించారు' అని ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూస్‌క్లిక్‌పై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. హర్యానా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్, ఇతర రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల్లో ఆందోళనలు జరిగాయి.

ఢిల్లీలో పాఠశాలల మూసివేత .. సరి-బేసి విధానం

న్యూఢిల్లీ : ఢిల్లీలో వాయు కాలుష్య స్థాయిలు పెరుగుతుండటంతో .. కేజ్రీవాల్ ప్రభుత్వం మరోసారి సరి - బేసి విధానాన్ని ప్రవేశపెట్టింది. దీపావళి తరువాతి రోజు అంటే ఈ నెల 13 నుంచి 20 వరకూ అమలులో ఉంటుందని రాష్ట్ర పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ సోమవారం తెలిపారు. అనంతరం పరిస్థితిని సమీక్షించి పొడిగిస్తామని ప్రకటించారు. 11వ తరగతి వరకు పాఠశాలల సెలవులను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. గత వారం రోజులుగా రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సిఆర్ పరిధిలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో కేజ్రీవాల్ సోమవారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఈ నెల 10 వరకు మూసివేయాల్సిందిగా ఆదేశించారు.

లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సమావేశం వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

డబ్బులు తీసుకుని ప్రశ్నలు వేశారన్న ఆరోపణలను ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై ముసాయిదా నివేదికను రూపొందించేందుకు జరగాల్సిన లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సమావేశం వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 7న కమిటీ సమావేశం జరపాలని నిర్ణయించారు. సమావేశం ఈ నెల 9కి వాయిదా వేశారు. వాయిదాకు కారణం ఏమిటనేది అధికారికంగా వెల్లడించలేదు. మొయిత్రాపై వచ్చిన ఆరోపణలపై బిజెపి ఎంపి వినోద్ కుమార్ సోంకర్ అధ్యక్షతన లోక్‌సభ ఎథిక్స్ కమిటీ విచారణ జరుపుతోంది. ఎథిక్స్ కమిటీ సభ్యులు ఇంతకు ముందు ఈ నెల 2న సమావేశమైనప్పటికీ పార్టీలవారీగా విడిపోయారు. 15 మంది సభ్యుల కమిటీలో మెజారిటీ సభ్యులు బిజెపికి చెందినవారే కావడంతో మహువా మొయిత్రాపై కఠిన చర్యలు ఉండవచ్చనే అభిప్రాయం ఉంది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
05041 సత్యనారాయణపురం బ్రాంచి : డి.నెం. 23-11-58ఎ, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, విజయవాడ - 520011

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : శ్రీ బెల్లంకొండ రమేష్‌బాబు, ప్లాట్ నెం. 1, డోర్ నెం. 12-197/1, యనమలకుదురు నుండి పెదపులిపాక రోడ్డు, యనమలకుదురు పంచాయితీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా. మరియు శ్రీమతి బెల్లంకొండ జ్యోతిశ్రీ, ప్లాట్ నెం. 1, డోర్ నెం. 12-197/1, యనమలకుదురు నుండి పెదపులిపాక రోడ్డు, యనమలకుదురు పంచాయితీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా.

నేచర్ ఆఫ్ లిమిట్	అకౌంట్ నెంబర్	అమౌంట్ (రూ)	తేది 17-10-2023 నాటికి బకాయి మొత్తం
Housing Loan	050430100083745	25,00,000/-	Rs. 24,99,353/-
ABPTL	050430100092390	10,00,000/-	Rs. 10,45,008/-
	మొత్తం	35,00,000/-	Rs. 35,44,361/-

ప్రాథమిక హామీ : శ్రీ బెల్లంకొండ రమేష్‌బాబు మరియు శ్రీమతి బెల్లంకొండ జ్యోతిశ్రీ (ఆస్తికి యజమానులు) గార్ల పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు పంచాయితీ, యనమలకుదురు నుండి పెదపులిపాక వెళ్ళు రోడ్డు, డోర్ నెం. 12-197/1, ప్లాట్ నెం. 1కి చెందిన 113.96 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి నిర్మించిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్. హద్దులు : తూర్పు : 21 అ॥ వెడల్పు రోడ్డు, పడమర : రామిశెట్టి నీలిమ గారి ఆస్తి, దక్షిణం : యనమలకుదురు నుండి పెదపులిపాక వెళ్ళు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 2

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హౌసింగ్‌లోన్, ఎబిపిటిఎల్ లోన్స్ క్రింద మా సత్యనారాయణపురం బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 17-10-2023 న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 24-10-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
05041 సత్యనారాయణపురం బ్రాంచి : డి.నెం. 23-11-58ఎ, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, విజయవాడ - 520011

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : శ్రీమతి మల్లిక సావిత్రి, భర్త : కృష్ణ, దగ్గరి డి.నెం. 21-10/2-257/7, 3వ లైన్, దావు బూచయ్య కాలనీ, గద్దె వెంకట రామయ్య నగర్, జాగీర్, మాచవరం, కృష్ణా జిల్లా. శ్రీ మల్లిక కృష్ణ, తండ్రి : చిన్న అప్పల నాయుడు, దగ్గరి డి.నెం. 21-10/2-257/7, 3వ లైన్, దావు బూచయ్య కాలనీ, గద్దె వెంకట రామయ్య నగర్, జాగీర్, మాచవరం, కృష్ణా జిల్లా.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ (రూ)	తేది 17-10-2023 నాటికి బకాయి మొత్తం
Housing Loan 050430100091896	Rs. 14.00 Lakhs	Rs. 13,46,700-00

ప్రాథమిక హామీ : శ్రీమతి మల్లిక సావిత్రి, భర్త : కృష్ణ (ఆస్తికి యజమాని) మరియు శ్రీ మల్లిక కృష్ణ గార్ల పేరిట కృష్ణా జిల్లా, మాచవరం, జాగీరు, గద్దె వెంకట రామయ్య నగర్, ప్రస్తుత రెవిన్యూ వార్డు నెం. 16, దావు బూచయ్య కాలనీ, 3వ లైన్, బ్లాక్ నెం. 6, సర్వే కాని ప్లాట్ నెం. 1బి, దగ్గరి డి.నెం. 21-10/2-257/7, సర్వే నెం. ఎన్‌టిఎస్ 23 వద్ద 38.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి అందలి గల బిల్డింగ్. హద్దులు : తూర్పు : అర్జా నాంచారయ్య గారికి చెందిన ప్లాట్ నెం. 1 ఆస్తి, పడమర : 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : దేరాంగుల శ్రీనివాసరావు మరియు ఇతరులు మరొకరికి విక్రయించిన ఆస్తి, ఉత్తరం : కుట్టుబోయిన అరుణ గారికి చెందిన ప్లాట్ నెం. 2 ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు హౌసింగ్‌లోన్ క్రింద మా సత్యనారాయణపురం బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 17-10-2023 న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 24-10-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీ కోసం

అప్పుడప్పుడు ఉప్పు షేకర్‌లోని ఉప్పు ముద్దలుగా మారి సులువుగా బయటికి రాదు. అలాంటప్పుడు దానిలో కొన్ని బియ్యం గింజలు వేయాలి.

జీవన సౌరభం

రేపటి భవిష్యత్తు మరెక్కడో లేదు. రోజువారీ దినచర్యలోనే ఉంది.

బాలభటులు

పిల్లలూ, ఈ రోజు 'బాలభటుల' దినోత్సవం. ఈ రోజెలా వచ్చిందో.. దాని సందేశమేంటో తెలుసుకుందామా!

బాల బాలికలలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించిన ఉద్యమమే 'బాలభట ఉద్యమం' (స్కౌట్స్ అండ్ గైడ్స్ మూవ్‌మెంట్) ఈ ఉద్యమంలో బాలుర బృందాలను 'స్కౌట్స్' అని, బాలికల బృందాలను 'గైడ్స్' అని అంటారు.

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్

మొట్టమొదటి స్కాటిష్ స్కౌట్ సమూహం సెంట్రల్ ప్రావిన్స్ (ప్రస్తుత మధ్య ప్రదేశ్)లో 1908లో ప్రారంభమైంది. అయితే ఇది 1910 లోనే ఆగిపోయింది.

భారతదేశంలో మొట్టమొదటి బ్రిటిష్ స్కౌట్ సమూహాలు 1909లో బెంగుళూరు, కిర్కీ, జబల్‌పూర్‌లో ప్రారంభమయ్యాయి. 1911లో సిమ్లా, కలకత్తా, అలహాబాద్, పూణె, సైద్ పూర్, మద్రాసు కేంద్రాలు మొదలై ఈ సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

గర్ల్ గైడ్ ఉద్యమం కూడా జబల్‌పూర్‌లో 1911లో మొదలైంది. ఇది త్వరత్వరగా అభివృద్ధి చెంది 1915 కల్లా 1200 మంది పిల్లలతో సుమారు 50 కేంద్రాలు తెరిచారు. బాలికలకే పరిమితమైన అఖిల భారత గర్ల్ గైడ్స్ సంఘం 1916లో మొదలైంది.

స్వాతంత్ర్యం వచ్చాక ...

స్వాతంత్ర్యం అనంతరం జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా కలాం అజాద్, మంగళ్ దాస్ పక్వాసా, మొదలైన వారి కృషి ఫలితంగా స్కౌట్స్, గైడ్స్ ఉద్యమాల్ని రెండింటిని నవంబరు 7, 1950న ఒకటిగా చేసి భారత్ 'స్కౌట్స్ అండ్ గైడ్స్'గా నామకరణం చేశారు. ప్రస్తుతం దీని ప్రధాన కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.

ఇందులో చేరిన పిల్లలకు ఈతకొట్టడం, వంతెనలు, రోడ్ల నిర్మాణం, ప్రథమ చికిత్స పద్ధతులను నేర్పుతారు. ఆయుధాలు లేకుండా వీరు కేవలం ఒక కర్రను మాత్రమే ధరిస్తారు. వీరికి సైనికుల వలె ప్రత్యేక దుస్తులు, మెడలో ఒక స్కార్ఫ్ ఉంటుంది. ఈ ఉద్యమంలో చేరినవారు దళాలుగా ఏర్పడతారు. ప్రతి దళానికి ఒక పతాకం, వాయిద్యాలు ఉంటాయి. 'సదా సమాజసేవలో ఉంటాం' అనే నినాదం ఈ పతాకం పై రాసి ఉంటుంది.

నేను గీసిన బొమ్మ

బి లోక్‌తేజ,
7వ తరగతి,
అంబేద్కర్ నగర్,
ఘంటశాల,
కృష్ణా జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అన్నాచెల్లెళ్ల 'కళా'త్మక ప్రతిభ



జీవితం ఎన్నో సవాళ్లను మన ముందుంచుతుంది. వాటన్నింటినీ ఎదుర్కొని కొంతమందికైనా స్ఫూర్తిగా నిలవాలంటే ఎంతో కఠోర శ్రమ, మరెంతో దృఢసంకల్పం కావాలి. వైకల్యం బారిన పడ్డ ఇద్దరు అన్నాచెల్లెళ్లు ఆ కోవకి చెందిన వారే. ఎన్నో సవాళ్ల మధ్య విభిన్న కళల్లో రాణిస్తూ ఎంతోమంది చూపును తమవైపు తిప్పుకుంటున్నారు. కర్నాటక ఉడిపికి చెందిన గణేశ్ కులాల్ పంజిమార్ (35), సుమా పంజిమార్ (22) పెన్సిల్, నూనె, యాక్రిలిక్ వంటి వివిధ మాధ్యమాలతో వందల కొలది ఆసక్తికరమైన కళాకృతులు తీర్చిదిద్దుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ఈ కళాకృతులను ప్రదర్శిస్తూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు.

గణేష్ ఇప్పటివరకు 700 కళాఖండాలు తయారుచేస్తే, సుమ తనకిష్టమైన క్విల్లింగ్ ఆర్ట్, పెన్సిల్ ఆర్ట్‌లో వందలకొలది కళాకృతులు తయారుచేస్తోంది. ఆస్టియోజెనిసిస్ ఇంపెర్ఫెక్టా (ఓఐ) అనే జన్యుసంబంధ వ్యాధితో బాధపడుతున్న వీరిలో వయసుకు తగ్గట్టుగా ఎముకల అభివృద్ధి జరగలేదు. ఈ వ్యాధి బారిన పడ్డ వారిలో పెళుసైన, పగుళ్లతో కూడిన ఎముకలు శరీర ఎదుగుదలకు అవరోధంగా ఉంటాయి. ఐదేళ్ల వయసు నుండి గణేష్, ఏడు నెలల వయసు నుండి సుమ ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వైకల్యంతో సుమ స్కూలుకు కూడా వెళ్లలేదు. ఆరో తరగతితోనే చదువు ఆపేసింది. 8 సర్జరీలు చేయించుకున్నా ఫలితం లేక ఇంటికే పరిమితమైంది. సర్జరీల తరువాత గణేష్ బరువు 22 కేజీలకే పరిమితమైంది.

Quilling art made by Suma

సవాళ్లతో సహవాసం

బిడ్డల పరిస్థితికి తీవ్ర ఆవేదనకు గురైన తండ్రి ఈ అన్నాచెల్లెళ్ల బాధ్యతను భార్యకి అప్పగించి కన్నుమూశాడు. భర్త మరణం, బిడ్డల అనారోగ్యం ఆ తల్లికి ఊపిరాడనీయనంత కష్టం తెచ్చిపెట్టింది. అయినా పిల్లల ఆశలకు, కలలకు ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. వారి వల్ల కాదని నిరుత్సాహపర్చలేదు. పిల్లలు ఎంచుకున్న మార్గం వైపు అడుగులు వేయడంలో ఎప్పుడూ ముందుండేది.

తొలిగా అమ్మ చిత్తరువు

తమ కోసం అమ్మ పడే ఆవేదన, బాధను చూస్తూ పెరుగుతున్న గణేష్ తల్లిపై తనకున్న ప్రేమను ఎలాగైనా చెప్పాలని పరితపించేవాడు. ఒకరోజు తన తల్లి ఛాయాచిత్రాన్ని పెన్సిల్‌తో అందమైన బొమ్మగా చిత్రీకరించి ఆమెకు బహుమతిగా ఇవ్వాలని ప్రయత్నించాడు. ఆ చిత్తరువు ఛాయాచిత్రాన్ని తలపించేంత అద్భుతంగా గీశాడు. అప్పుడే అతనిలో దాగున్న ప్రతిభ బయటికి తెలిసింది. బిడ్డ ఇచ్చిన ఈ చిత్తరువు అమ్మలో ఎక్కడలేని ఆనందాన్ని, ధైర్యాన్ని తెచ్చిపెట్టింది. కళలో రాణించేలా గణేష్‌ను ప్రోత్సహిస్తూ వచ్చింది. అమ్మ ఇచ్చిన ధైర్యంతో వేల్పుల చిత్రపటాలను, జంతువులను, ఫొటో ఆల్బమ్స్‌ని తన కుంచెతో అద్భుతంగా మలిచేవాడు గణేష్. క్రమంగా అతని కళను ప్రేమించేవారు తనకు మద్దతు ఇచ్చేవారు పెరిగారు. 2021లో జిల్లా స్థాయిలో కన్నడ రాజోత్సవ అవార్డు తీసుకునేంత ఎత్తుకు గణేష్ ఎదిగారు.

అన్న స్ఫూర్తితో ...

'గణేష్ పంజిమర్ ఆర్ట్స్' పేరుతో యూట్యూబ్ ఛానెల్ క్రియేట్ చేసి తన కళారూపాలను ప్రదర్శిస్తున్నారు గణేష్. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఇతర ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా అన్న చేస్తున్న కళారూపాలను ఫోన్ ద్వారా రికార్డింగ్ చేయడం, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే బాధ్యత చెల్లి సుమ తీసుకుంది. అన్నను స్ఫూర్తిగా తీసుకుని తను కూడా వందకు పైగా కళారూపాలను తయారుచేసింది. సుమ, 'రిసైన్ ఆర్ట్' ద్వారా కీచైన్స్‌ను మరింత ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు. ఆమె తయారుచేసిన సిల్క్ థ్రెడ్ ఆర్ట్, క్లే ఆర్ట్, క్విల్లింగ్‌లు చూపరులను కన్నుతిప్పుకోనియ్యవు. తన కళకు గుర్తింపుగా ఆమె కూడా 20 సార్లు ఘనంగా సత్కరింపబడ్డారు.

'గణేష్, సుమ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎన్నో అడ్డుగోడలను దాటుకుని ఈ స్థాయికి ఎదిగారు. చాలామంది రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. ఎన్ని సవాళ్లున్నా ఆత్మవిశ్వాసంతో ఎలా ఎదగాలో ఈ అన్నాచెల్లెళ్లు నిరూపించారు. వీరి ఆత్మవిశ్వాసం ముందు వారి సమస్య చిన్నదైపోయింది. వీరు సాధించిన ఈ ప్రగతి ఎంతోమంది వైకల్యబాధిత పిల్లలున్న తల్లిదండ్రులకు గొప్ప స్ఫూర్తి. వీరిని చూసిన తరువాత తమ పిల్లల్లో దాగున్న కళను వెలికితీయడంలో ఆ తల్లిదండ్రులు కృషి చేస్తారని నేను కచ్చితంగా చెబుతాను' అంటున్నారు గణేష్, సుమల ఫ్యామిలీ డాక్టరు డాక్టర్ అన్నయ్య కులాల్ ఉల్తూర్.

గణేష్, సుమ ఇప్పటికి ఎన్నో ఎగ్జిబిషన్‌ల్లో తమ కళారూపాలను ప్రదర్శించారు. 'ఏ వేదిక అయినా, సత్కార సభ అయినా ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వెళ్లేటప్పుడు నిర్వాహకులు మమ్మల్ని చాలా జాగ్రత్తగా తీసుకెళ్లడం పెద్ద సమస్య. ఎందుకంటే ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మా ఎముకలు విరిగిపోతాయి. మేము మరింత అనారోగ్యానికి గురవుతాం. అందుకే ఇటువంటి కార్యక్రమాలను చాలా తక్కువగా హాజరవుతాం' అని చెబుతున్న ఈ అన్నాచెల్లెళ్లు ఎంతోమందికి మార్గదర్శకం.

తేగల్లో పోషకాలు

ప్రకృతి మనకు ఎన్నో అరుదైన పండ్లు, కాయలను అందించింది. పల్లెల్లో దొరికే కొన్ని అరుదైన రకాలు ఉన్నాయి. తాటి చెట్టు నుంచి పడిన తాటికాయ మొలకలనే తేగలు అని కూడా పిలుస్తారు. ఇవి తినడానికి ఎంతగానో రుచిగా ఉంటాయి. అందుకే పల్లెల్లో తేగలంటే పిల్లలు, పెద్దలు అమితంగా ఇష్టపడతారు. తాటికాయలను ఒక దగ్గర జమ చేసి వాటిని భూమిలో పాతిపెడతారు. వర్షాకాలంలో వర్షాలకు అవి మొలకెత్తి శీతాకాలం వచ్చేసరికి తేగలుగా మారుతాయి. కొంత మంది వీటిని సేకరించి తేగలుగా తయారుచేసి పట్టణాలు, నగరాల్లో విక్రయిస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. రుచికి తోడు శరీరానికి అవసరమైన ఎన్నో ప్రయోజనకరమైన పోషకాలు వీటిలో ఉంటాయి. తాటి తేగలలో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, పాస్ఫరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అధిక బరువు సమస్యతో బాధపడేవారికి ఈ తాటి తేగల్లో ఫైబర్ బాగా ఉపయోగపడుతుంది. వీటిని నేరుగా తినడం ఇష్టం లేనివారు చిన్న ముక్కలుగా కట్ చేసి, ఎండబెట్టుకుని పిండిగా మార్చుకుని కూడా తినొచ్చు. ఈ తాటి తేగల పిండితో రొట్టెలు తయారు చేసుకుని తింటే ఆ పిండిలోని ఫైబర్ కారణంగా శరీరంలోని మలినాలు బయటికి పోతాయి. శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బలోపేతానికి తేగలు బాగా తోడ్పడుతాయి. శరీరంలో వేడిని తగ్గించడంలో కూడా తాటి తేగలు కీలక పాత్ర పోషిస్తాయి. రక్తహీనత సమస్యకు కూడా మంచి పరిష్కారం లభిస్తుంది.

తేగల తయారీ ఇలా...

తాటిచెట్లకు ముంజల గెలలు ఉంటాయి. ఇవి లేతగా ఉన్నప్పుడు కోసి అందులోని ముంజలను తింటారు. కోయకుండా వదిలేస్తే అవి పండ్లుగా మారి నేలపై రాలిపడతాయి. కొన్ని సహజంగానే మొలకెత్తుతాయి. మరికొన్నిసార్లు వీటిని సేకరించి పొలాల ఒడ్డున, నీరుపారే ప్రాంతంలో పాతిపెడతారు. అవి మొలకెత్తి పెరుగుతున్న క్రమంలో వాటిని తవ్వి తీసి ఆకులు కత్తిరించి కాండాన్ని కుండలో ఉడకబెడతారు లేదా మంటపై కాలుస్తారు. ఆ తరువాత వాటి మీది పొరను తొలగిస్తారు. ఇవి తినడానికి ఎంతో రుచికరంగా ఉంటాయి.

10 వేలు దాటిన మృతులు

- పరిస్థితిని చక్కదిద్దేందుకు సమిష్టి చర్యలు అవశ్యమన్న రష్యా

జెరూసలెం: గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతకు బలైన వారి సంఖ్య 10వేలు దాటింది. పాలస్తీనా ఆరోగ్య శాఖ ప్రతినిధి అష్రఫ్ అల్ ఖిద్రి గాజాలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మృతుల సంఖ్య 10,022గా ప్రకటించారు. ఇప్పటివరకు ఇంధనాన్ని గాజాలోకి అనుమతించలేదని పాలస్తీనా రెడ్ క్రీసెంట్ సొసైటీ (పిఆర్‌సిఎస్) తెలిపింది. అయితే ఈజిప్ట్ రెడ్ క్రాస్ నుండి 25ట్రక్కుల మానవతా సాయం అందిందని తెలిపింది. రోజు రోజుకు హింస పెరుగుతున్న నేపథ్యంలో మధ్య ప్రాచ్యంలో పరిస్థితులను సద్దుబాటు చేసేందుకు సమిష్టి చర్యలు తీసుకోవాలని రష్యా కోరింది. ఈ మేరకు రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటన వెలువరించింది. అంతర్జాతీయ సమాజం ఇచ్చే ఇటువంటి పిలుపులను రష్యా సమర్ధిస్తుందని పేర్కొంది. ఈ ఘర్షణను నివారించేందుకు సమగ్ర దృక్పథం అవసరమని తెలిపింది. విదేశీయుల తరలింపునకు గాజా-ఈజిప్ట్ సరిహద్దును తిరిగి తెరిచారు. బుధవారం నుండి మూడు రోజుల పాటు తెరిచి, శని, ఆదివారాలు మూసివేశారు. తిరిగి సోమవారం రాకపోకలకు అనుమతించారు. ఇజ్రాయిల్ బాంబు దాడులతో గాజాలో 60శాతం ఉద్యోగాలు పోయినట్లు అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) తెలిపింది. దీనితో గాజాలో ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారాయాని తెలిపింది. గాజాను ఉత్తర, దక్షిణ గాజాలుగా రెండుగా విభజించామని యూదు దురహంకార ఇజ్రాయిల్ ఆర్మీ పేర్కొంది. బందీలను వదిలిపెట్టేంతవరకు కాల్పుల విరమణ ప్రసక్తే లేదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ మరోసారి హూంకరించారు.

పాలస్తీనా హక్కుల కార్యకర్త అరెస్టు

పాలస్తీనా హక్కుల కార్యకర్త అహద్ తమీమ్ (22)ను ఇజ్రాయిల్ సైన్యం సోమవారం అరెస్ట్ చేసింది. హింస, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్నారన్న అనుమానంతో ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆర్మీ ప్రతినిధి తెలిపారు. తదుపరి విచారణ కోసం ఇజ్రాయిల్ భద్రతా దళాలకు అప్పగించినట్లు వెల్లడించారు. వెస్ట్‌బ్యాంక్‌లో నివసిస్తున్న సెటిలర్లను హత్య చేయాలని అమీమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారని.. అందుకే అరెస్ట్ చేశామని ఇజ్రాయిల్ మీడియా ఆరోపించింది. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో శరణార్ధి శిబిరాలపై ఆదివారం రాత్రి ఇజ్రాయిల్ మరో దఫా దాడులకు తెగబడింది..గాజాతోబాటు వెస్ట్‌బ్యాంక్‌లోను ఇజ్రాయిల్ సైన్యం దాడులకు తెగబడుతోందని జాతీయ మీడియా పేర్కొంది. రమల్లా సమీపంలోని తమీమ్ స్వగ్రామమైన నబీ సలేహ్ నుండి ఆమెను అరెస్ట్ చేసినట్లు తెలిపింది. ఇజ్రాయిల్ దళాలు తమ ఇంట్లో సోదాలు చేసి, కుటుంబసభ్యుల మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నాయని తమీమ్ తల్లి నామిమన్ తమీమ్ తెలిపారు. ఆమె తండ్రిని గతవారం అరెస్ట్ చేశాయని, ఇప్పటి వరకు ఆయన ఆచూకీ తెలియరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నట్లు ఆ పోస్టులను తన కుమార్తె రాయలేదని, ఆమె పేరు మీద డజన్ల కొద్దీ ఫేక్ పేజీలు ఆమె ఫోటోతో పాటు ఉన్నాయని, వాటితో ఆమెకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

వాతావరణ నిధిపై మారని ధనిక దేశాల తీరు

అబూదాబి : వాతావరణ మార్పుల వల్ల తలెత్తే పర్యవసానాలు, నష్టాలు, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు పేద దేశాలకు నిధిని ఏర్పాటు చేసే విషయమై అబూదాబిలో జరిగిన చర్చలు ఉద్రిక్తతల మధ్య ముగిశాయి. మరో నాలుగేళ్ళపాటు ప్రపంచబ్యాంకే ఈ నిధి నిర్వహణను చూసేందుకు సమావేశంలో పాల్గొన్న దేశాలు అంగీకరించాయి. ముసాయిదా ఒప్పందం పట్ల పలు వర్ధమాన దేశాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నెలాఖరులో దుబాయ్‌లో జరిగే కాప్-28 వాతావరణ సదస్సులో ప్రపంచ నేతలు దీనిపై సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఒప్పందం కుదిరినందుకు సంతోషంగా వుంది కానీ, ఆ నిధికి స్వచ్ఛందంగా విరాళాలు అందజేయకపోవడం బాధగా వుందని అమెరికా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. 2024లో ప్రారంభించ తలపెట్టిన ఈ నిధి మౌలిక లక్ష్యాలను ఆ ఒప్పందం నిర్దేశించింది. ఎలా అమలు చేయాలి, ఎవరు పర్యవేక్షించాలి వంటి వివరాలన్నీ పేర్కొంది. ప్రపంచ బ్యాంక్ పోషించే పాత్రకు అదనంగా బోర్డులో వర్ధమాన దేశాల నుండి కూడా ఒకరు వుండాలని పేర్కొంది. బార్బడోస్ ప్రధాని ప్రత్యేక దూత అవినాష్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం సవాళ్లతో కూడినదే కానీ కీలకమైన ఫలితమని వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికా, కరేబియా దేశాల తరపు ప్రతినిధిగా ఆయన ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఈజిప్ట్ ప్రతినిధి మహ్మద్ నాజర్ మాట్లాడుతూ, ఈ ఒప్పందంలో కొన్ని అంశాలు లోపించాయని అన్నారు. ముఖ్యంగా నిధులు అందించే స్థాయి, వాటిని ఏ రకంగా అందిస్తారు? వంటి వివరాలు వెల్లడించలేదని తెలిపారు.

కొత్త గ్యాస్ రూట్‌పై చైనా, రష్యా

మాస్కో : సుదూర ప్రాచ్య మార్గం ద్వారా చైనాకు గ్యాస్ సరఫరాను వేగవంతం చేసేందుకుద్దేశించిన ప్రాజెక్టును చైనా, రష్యా ఉమ్మడిగా చేపట్టాయి. రష్యా ఇంధన కంపెనీ గాజ్‌ప్రామ్ సహకారంతో దీనిని తాము పూర్తి చేస్తామని చైనా జాతీయ పెట్రోలియం కార్పొరేషన్ (సిఎన్‌పిసి) ఉపాధ్యక్షుడు జీ జున్ వెల్లడించారు. చైనాకు రష్యా నుండి ఖనిజవాయువును షాక్లిన్ దీవి గుండా అందించేందుకు ఇది మార్గం సుగమం చేస్తుంది. సెయింట్ పీటర్స్ బర్గ్ అంతర్జాతీయ గ్యాస్ ఫోరమ్ ప్లీనరీ సమావేశంలో జున్ మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సమగ్ర ఇంధన భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు తమ కంపెనీ, గాజ్‌ప్రామ్‌లు కృషి చేస్తున్నాయని చెప్పారు. చైనాకు అదనపు గ్యాస్ సరఫరాలను అందచేసేందుకు ఫిబ్రవరిలో ఇరు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

నేపాల్‌లో మళ్లీ కంపించిన భూమి

- తీవ్రత 5.6గా నమోదు
- ఢిల్లీలోనూ ప్రకంపనలు
- సాయం కోసం బాధితుల ఎదురుచూపులు

ఖాట్మండు : పశ్చిమ నేపాల్‌లో సోమవారం మరోసారి భూమి కంపించింది. ఈసారి ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.6గా నమోదైంది. భూకంప కేంద్రం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఉత్తరంగా 233 కిలోమీటర్ల దూరంలో వుంది. ఉత్తర భారతంలో కూడా ఈ ప్రకంపనల ప్రభావం కనిపించినట్లు జాతీయ భూకంపనల కేంద్రం తెలిపింది. ప్రకంపనల తీవ్రతతో ప్రజలు భీతిల్లారు. ఇళ్లల్లో నుండి బయటకు పరిగెత్తారు. ఇళ్లల్లోని ఫర్నీచర్ కదిలిపోయాయని, వస్తువులు చెల్లాచెదురుగా పడ్డాయని ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంత ప్రజలు తెలిపారు.

భూకంప మృతులు 153 మందే : నేపాల్

శుక్రవారం రాత్రి సంభవించిన నేపాల్ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 153 అని నేపాల్ ప్రభుత్వం పేర్కొంది. తొలుత 157మంది మరణించినట్లు వార్తలు వెలువడినా అనంతరం మృతుల సంఖ్యను ప్రభుత్వం సవరించింది. మృతుల పేర్లు రెండుసార్లు రావడం వల్ల ఈ పొరపాటు జరిగిందని తెలిపింది.

సాయం కోసం ఎదురుచూపులు

చాలాచోట్ల భూకంప బాధితులు ప్రభుత్వ సాయం కోసం ఇంకా ఎదురుచూస్తునే వున్నారు. ఇప్పటికి రెండు రోజులుగా చలిలో బయటనే వుండడంతో వృద్ధులు, చిన్నారులు చాలామంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రకృతి విపత్తులో తమ పంటలు, ఆహార ధాన్యాలు, బట్టలు, విలువైన వస్తువులు అన్నీ పోగొట్టుకున్నామని, శిధిలాల గుట్టలపై కూర్చున్నామని, ఇంతవరకు సాయమందలేదని పలువురు గ్రామస్తులు వాపోయారు. చలి విపరీతంగా వుందని, భరించలేకపోతున్నామని, నిద్ర వుండడం లేదని చెప్పారు. సహాయ పంపిణీని క్రమబద్ధీకరించేందుకు అవసరమైన డేటాను స్థానిక యూనిట్లు సేకరిస్తున్నాయని, అందువల్లే కొంత జాప్యం జరుగుతోందని భెరి మున్సిపాలిటీ మేయర్ చంద్ర ప్రకాష్ ఘార్తి తెలిపారు.

షకీబ్ ఆల్‌రౌండ్ షో

- శ్రీలంకపై మూడు వికెట్ల తేడాతో బంగ్లా గెలుపు
- అసలంక సెంచరీ వృథా
- టైమ్డ్ ఔట్ తొలి బ్యాటర్‌గా మాథ్యూస్

షకీబ్ (82 పరుగులు)

న్యూఢిల్లీ: ఐసిసి వన్డే ప్రపంచకప్ సెమీస్ రేసునుంచి నిష్క్రమించిన శ్రీలంక-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్ల హవా కొనసాగింది. సోమవారం అరుణ్‌జైట్లీ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 49.3 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ లక్ష్యాన్ని బంగ్లాదేశ్ జట్టు 41.1 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 282పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో ఈ టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్ జట్టు రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. శ్రీలంక సీనియర్ బ్యాటర్ మాథ్యూస్ టైమ్డ్ ఔటైన తొలి అంతర్జాతీయ క్రికెటర్‌గా నిలిచాడు. ఇక ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు మిడిలార్డర్ బ్యాటర్ అసలంక(108) సెంచరీతో ఆదుకున్నాడు. అసలంక ఇన్నింగ్స్‌లో 6ఫోర్లు, 5సిక్సర్లతో రాణించాడు. ఓపెనర్ పత్తుమ్ నిస్సాంక(41), పెరీరా(6), కుశాల్ మెండిస్(19), సమరవిక్రమ(41) ఔటయ్యే సమయానికి లంక జట్టు 5వికెట్ల నష్టానికి 135పరుగులు చేసి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో ధనంజయ డిసిల్వా(34)తో కలిసి అసలంక 6వ వికెట్‌కు 78పరుగులు జతచేశాడు. చివర్లో మహీశ్ తీక్షణ(22) బ్యాటింగ్‌లో రాణించారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ ఛమీర(4), రజిత(0) నిరాశపరచడంతో శ్రీలంక ఇన్నింగ్స్ 49.3ఓవర్లలోనే ముగిసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో తాంజిమ్ హసన్‌కు మూడు, కెప్టెన్ షకిబ్ అల్ హసన్, షోరిఫుల్ ఇస్లామ్‌కు రెండేసి, మెహిదీ హసన్‌కు ఒక వికెట్ దక్కాయి.

లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ ఓపెనర్లు తంజిత్ హసన్(9), లింటన్ దాస్(23) నిరాశపరిచారు. ఆ తర్వాత నజ్ముల్ హొస్సైన్ శాంటో 101 బంతుల్లో 12 ఫోర్లతో 90 పరుగులు, షకిబ్ 65 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లతో 82 పరుగులు చేసి 3వ వికెట్‌కు 169పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి బంగ్లాను ఒడ్డున పడేశారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత మహ్మదుల్లా (22), ముష్ఫికర్(10) నిరాశపరిచినా.. చివర్లో తౌహీద్ హృదయ్ 7 బంతుల్లో 2 సిక్సర్లతో 15 పరుగులు బంగ్లాను గెలిపించాడు. దీంతో బంగ్లాదేశ్ 41.1 ఓవర్లలో 7 వికెట్లకు 282 పరుగులు చేసి విజయం సాధించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్-అల్-హసన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. శ్రీలంక బౌలర్లలో మధుశంకకు మూడు, తీక్షణ, ఏంజెలో మాథ్యూస్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (బి)తంజిమ్ హసన్ 41, కుశాల్ పెరీరా (సి)ముస్తాఫిజుర్ (బి)షోరిఫుల్ 4, కుశాల్ మెండిస్ (సి)షోరిఫుల్ (బి)షకీబ్ 19, సమరవిక్రమ (సి)మహ్మదుల్లా (బి)షకీబ్ 41, అసలంక (సి)లింటన్ దాస్ (బి)తంజిమ్ హసన్ 108, మాథ్యూస్ (టైమ్డ్ ఔట్) 0, ధనుంజయ (స్టంప్)ముష్ఫికర్ (బి)మెహిదీ హసన్ 34, తీక్షణ (సి)నసుమ్ అహ్మద్ (బి)షోరిఫుల్ 22, ఛమీర (రనౌట్)ముస్తాఫిజుర్ 4, రజిత (సి)లింటన్ దాస్ (బి)తంజిమ్ హసన్ 0, దిల్షాన్ మధుశంక (నాటౌట్) 0, అదనం 8. **వికెట్ల పతనం:** 1/5, 2/66, 3/72, 4/135, 5/135, 6/213, 7/258, 8/278, 9/278, 10/279 **బౌలింగ్:** షోరిఫుల్ 9.3-0-52-2, తస్కిన్ అహ్మద్ 10-1-39-0, తంజిమ్ హసన్ 10-0-80-3, షకీబ్ 10-0-57-2, మెహిదీ హసన్ 10-0-49-1.

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తంజిద్ హసన్ (సి)నిస్సంక (బి)మధుశంక 9, లింటన్ దాస్ (ఎల్‌బి)మధుశంక 23, నజ్ముల్ హొస్సైన్ (బి)మాథ్యూస్ 90, షకీబ్ (సి)అలసంక (బి)మాథ్యూస్ 82, మహ్మదుల్లా (బి)తీక్షణ 22, ముష్ఫికర్ రహీమ్ (బి)మధుశంక 10, తౌహిద్ హృదయ్(నాటౌట్) 15, మెహిదీ హసన్ మిరాజ్ (సి)అసలంక (బి)తీక్షణ 3, తంజిమ్ హసన్ (నాటౌట్) 5, అదనం 23. (41.1 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 282పరుగులు. **వికెట్ల పతనం:** 1/17, 2/41, 3/210, 4/211, 5/249, 6/255, 7/269 **బౌలింగ్:** మధుశంక 10-1-69-3, తీక్షణ 9-0-44-2, రజిత 4-0-47-0, ఛమీర 8-0-54-0, మాథ్యూస్ 7.1-0-35-2, ధనుంజయ 3-0-20-0

వన్డే ప్రపంచకప్‌లో నేడు...
ఆస్ట్రేలియా × ఆఫ్ఘనిస్తాన్
(వేదిక: ముంబయి; మ.2.00గం॥లకు)

టైమ్డ్ ఔట్ తొలి బ్యాటర్‌గా మాథ్యూస్...

శ్రీలంక మాజీ కెప్టెన్ ఏంజెలో మాథ్యూస్ 'టైమ్డ్ ఔట్' తొలి బ్యాటర్‌గా నిష్క్రమించాడు. ఐసిసి 40.1.1 నిబంధనల ప్రకారం ఒక బ్యాటర్ రెండు నిమిషాల్లోపు బ్యాటింగ్‌కు సిద్ధమవ్వని పక్షంలో 'టైమ్డ్ ఔట్'గా మైదానాన్ని వీడాల్సి ఉంటుంది. సమరవిక్రమ(41) ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన మాథ్యూస్.. హెల్మెట్ బెల్ట్ తెగిపోవడంతో మరో హెల్మెట్ తెమ్మని మైదానం బయట ఉన్న ఆటగాడికి చెప్పాడు. అతడు మరో హెల్మెట్ మాథ్యూస్‌కు ఇవ్వగా అప్పటికే రెండు నిమిషాల సమయం పూర్తయిపోయింది. ఈ విషయాన్ని బంగ్లా కెప్టెన్ అంపైర్ల దృష్టికి తీసుకెళ్లాడు. అంపైర్లు మాథ్యూస్‌ను 'టైమ్డ్ ఔట్'గా ప్రకటించారు. దీంతో మాథ్యూస్ హెల్మెట్ బెల్ట్ తెగిపోయిందని బంగ్లా కెప్టెన్ షకీబ్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఈ విషయమై మాజీ క్రికెటర్లు కొందరు.. షకీబ్ క్రీడాస్ఫూర్తితో వ్యవహరిస్తే బాగుండేదని పేర్కొనగా.. నిబంధనల ప్రకారమే వ్యవహరించాడని మరికొంతమంది వెనకేసుకొస్తున్నారు.

సయ్యద్ ముస్తాక్ అలీ టైటిల్ విజేత పంజాబ్

ఫైనల్లో బరోడాపై 20పరుగుల తేడాతో గెలుపు

మొహాలీ: సయ్యద్ ముస్తాక్ అలీ టైటిల్‌ను పంజాబ్‌జట్టు గెలుచుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో పంజాబ్ 20పరుగుల తేడాతో బరోడాపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 223పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. అన్‌మోల్‌ప్రీత్ సింగ్(113; 61బంతుల్లో) సెంచరీకి తోడు నేహల్ వధేరా(61నాటౌట్; 27బంతుల్లో) బ్యాటింగ్‌తో రాణించారు. బరోడా బౌలర్లు కృనాల్ పాండ్యా, షోయబ్ సొపారియా, అతిత్ సేత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో బరోడా జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 7వికెట్ల నష్టానికి 203పరుగులు చేసింది. అభిమన్యుసింగ్(61), నిబద్ రత్వా(47), కృనాల్ పాండ్యా(45) బ్యాటింగ్‌లో రాణించగా.. అర్ష్‌దీప్ సింగ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అన్‌మోల్‌ప్రీత్ సింగ్‌కు, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అభిషేక్ శర్మకు దక్కాయి.

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	భారత్	8	8	0	16	+2.45
2.	దక్షిణాఫ్రికా	8	6	2	12	+1.37
3.	ఆస్ట్రేలియా	7	5	2	10	+0.92
4.	న్యూజిలాండ్	8	4	4	8	+0.39
5.	పాకిస్తాన్	8	4	4	8	+0.03
6.	ఆఫ్ఘనిస్తాన్	7	4	3	8	-0.33
7.	బంగ్లాదేశ్	8	2	6	4	-1.14
8.	శ్రీలంక	8	2	6	4	-1.16
9.	నెదర్లాండ్స్	7	2	5	4	-1.39
10.	ఇంగ్లండ్	7	1	6	2	-1.50

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68